ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
బుధవారం 9 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 సంచిక: 84 | పేజీలు 12 | వెల: 6.50

ప్రధాని పర్యటనలో
## తుపాకీ కలకలం
పీఎంవో అధికారినంటూ ఎంట్రీకి యత్నం 2

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబై పర్యటనకు ముందు బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ ( లో భద్రతా కలకలం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ పాల్గొననున్న కార్యక్రమం జరిగే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ముంబై,సెప్టెంబర్8 (సింగిడి)







2
## ప్రత్యేక ప్రాంతాలుగా అరుణాచల్, అక్సాయ్ చిన్
అక్సాయ్ చిన్‌కు పశ్చిమాన భారత్, తూర్పున చైనా
ఐక్యరాజ్యసమితి కొత్త మ్యాప్‌లో ప్రత్యక్షం

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

# కేసీఆర్ హత్యకు కుట్ర
## కేసీఆర్‌కు రక్షణ కల్పించాలి... బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. కాంగ్రెస్ నేతలు డప్పులతో ఎర్రవల్లి ఫాంహౌజ్ ముట్టడించడానికి ప్రయత్నించిన సందర్భంగా.. కేసీఆర్‌ను పరామర్శించేందుకు, ఆయనకు రక్షణగా ఎర్రవల్లికి బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు.. హకీంపేట వద్ద అడ్డుకుని అరెస్ట్ చేశారు.

హైదరాబాద్,సెప్టెంబర్8 (సింగిడి):

- కేటీఆర్ సంచలన ఆరోపణలు
- కేసీఆర్‌కు భద్రతపై పోలీసులపై నమ్మకం లేదు
- మన నాయకుడు కేసీఆర్ ను మనమే కాపాడుకోవాలి
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్తుండగా కేటీఆర్ అరెస్ట్
- హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతల అరెస్టులు
- బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద రణరంగం..
- రాళ్లు, కుర్చీలతో బీఆర్ఎస్, కాంగ్రెస్ దాడులు

ఈ సందర్భంగా కేటీఆర్ సంచలన ఆరోపణలకు తెరతీశారు. కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్‌పై కుట్రపూరితంగా హత్యాయత్నానికి పాల్పడ్డాయని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న సమయంలో పోలీసులు కేటీఆర్‌ను అదుపులోకి తీసుకుని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని ఆరోపించారు. కేసీఆర్ ఫాంహౌజ్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. అదే సమయంలో తమ సొంత నాయకుడి నివాసానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. దీనిపై డీజీపీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ శ్రేణులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నాయకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ నివాసం వైపు కాంగ్రెస్ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద వందలాది మంది పోలీసులను మోహరించామని అధికారులు చెప్పినప్పటికీ.. తమ నాయకుడి భద్రత విషయంలో పోలీసులపై నమ్మకం లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమ నాయకుడిని తామే కాపాడుకోవాలి అంటూ బీఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అసెంబ్లీ నుంచి కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎర్రవల్లి బయలుదేరారు. తొలుత బొల్లారం వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఆ తర్వాత

..మిగతా 2లో



తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి
## సస్పెండ్
2
సెషన్ మొత్తానికి సస్పెన్షన్ వేటు
ఇద్దరు ఎమ్మెల్సీలపై చర్యలకు తీర్మానం

తెలంగాణ రాజకీయాల్లో అసెంబ్లీ ఆవరణలో చోటుచేసుకున్న వివాదం మరో కీలక మలుపు తిరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై శాసనమండలి సస్పెన్షన్ వేటు వేసింది. ప్రస్తుత వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు ఇద్దరినీ మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు.

హైదరాబాద్,సెప్టెంబర్8 (సింగిడి)

## మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాడిపై చర్యలేవి



వారికి జరిగింది చూస్తే గుండె తరుక్కుపోతుంది... దాడిపై అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు
నీ తల్లికి కాదు మా అమ్మకు అవమానం జరిగింది.. ఘాటుగా బదులిచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ 2



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు ఊరట
రిమాండ్ పిటిషన్ తిరస్కరణ 2

**తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి అరెస్ట్**

**నారాయణ గూడ పోలీస్ స్టేషన్ కు తరలింపు**

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలకు నాంపల్లి కోర్టులో భారీ ఊరట లభించింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో పాటు విధుల్లో ఉన్న పోలీసులతో దురుసుగా వ్యవహరించారనే అభియోగాలపై పోలీసులు.. ఉదయం తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

హైదరాబాద్,సెప్టెంబర్8 (సింగిడి)

శాఖలను సమూలంగా
## మార్చాలని అధిష్ఠానానికి చెప్పా
నాకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయం 2
టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్8 (సింగిడి):
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.



## పరకాలపరీక్ష
- పరకాల టికెట్ చుట్టూ ముదిరిన వివాదం
- రేవూరికి రేవంత్ బహిరంగ మద్దతు
- క్రమశిక్షణ చర్యలతో కొండా వర్గంపై ఒత్తిడి
- కాంగ్రెస్‌లో మారుతున్న సమీకరణాలు
- కొండాల స్థానిక పట్టు.. రేవూరి రాజకీయ బలం

పరకాల టికెట్ వ్యవహారం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలను మరింత బయటకు తెచ్చింది. వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగంగా పిలుపునివ్వడం.. ఆ తర్వాత కొండా సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ కొండా సురేఖకు నోటీసులు ఇవ్వడం.. ఇలా పరిణామాలు వేగంగా మారాయి. దీంతో పరకాల సీటు చుట్టూ కొండా వర్గం, రేవూరి వర్గం మధ్య ఆధిపత్య పోరు మరింత స్పష్టమైంది.

2 హైదరాబాద్ బ్యూరో (సింగిడి)



నగరంలో మరో
## భారీ ఫ్లైఓవర్
బంజారాహిల్స్ నుంచి గచ్చిబౌలి మధ్య నిర్మాణం!
బిడ్లు స్వీకరిస్తున్నట్టు తెలిపిన అధికారులు 2



మరిన్ని రూట్లలో నైట్ షిఫ్ట్
## బస్సు సర్వీసులు
టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం

గ్రేటర్ హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక రద్దీ, అర్ధరాత్రి వేళల్లో ప్రజా రవాణాకు పెరుగుతున్న డిమాండ్‌ను ద ష్టిలో ఉంచుకుని టి.జి.ఎస్.ఆర్టీసీ ప్రారంభించిన రాత్రిపూట బస్సు సర్వీసులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

హైదరాబాద్,సెప్టెంబర్8 (సింగిడి) 2

వైసీపీ సీనియర్ నేత బొత్స మేనల్లుడు
## చిన్న శ్రీను టీడీపీలో చేరిక
- వైసీపీ నుంచి ఇంకా చాలామంది టీడీపీలోకి వస్తారంటూ సంచలన వ్యాఖ్యలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కుమార్తెతో సహా పార్టీలో చేరిక
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడి
- చిన్న శ్రీను వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాల్లో వలసలపై కొత్త చర్చ

2



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంగళవారం ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తెలుగుదేశం పార్టీలో చేరారు.

అమరావతి (సింగిడి)

1000 డప్పులతో కేసీఆర్
## ఫాంహౌస్ ముట్టడి
ఎర్రవల్లిలో తీవ్ర ఉద్రిక్తత
- స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన
- కేసీఆర్ నివాసం ముట్టడికి దళిత నాయకుల పిలుపు
- అసెంబ్లీ నుంచి ఎర్రవల్లికి బయలుదేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టు

2



ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
9 సెప్టెంబర్ 2026

## ప్రత్యేక ప్రాంతాలుగా
# అరుణాచల్, అక్సాయ్ చిన్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8 (సింగిడి):**
ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన కొత్త ప్రపంచ పటం మరోసారి చర్చనీయాంశంగా మారింది. 'కరెక్ట ది మ్యాప్' తీర్మానానికి భారత్ మద్దతు తెలిపిన నేపథ్యంలో వెలువడిన ఈ మ్యాప్‌లో అరుణాచల్‌ప్రదేశ్, అక్సారుచిన్‌లను భారత్, చైనా వాదిస్తున్న సరిహద్దుల మధ్య ప్రత్యేక ప్రాంతాలుగా చూపించారు. అక్సారుచిన్‌ను లడఖ్‌లో భాగంగా భారత్ పేర్కొంటున్న విషయం తెలిసిందే. ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానంపై చర్చలు జరుగుతున్న సమయంలో జులై 1న ఈ మ్యాప్‌ను తొలిసారి విడుదల చేశారు. ఇందులో అరుణాచల్‌ప్రదేశ్‌కు నాగాలాండ్‌తో ఉన్న సరిహద్దును తొలగించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా చూపిస్తూ.. పశ్చిమాన అసోం, ఉత్తరాన చైనా సరిహద్దుగా ఉన్నట్లు మ్యాప్‌లో పేర్కొన్నారు. అదే విధంగా అక్సారుచిన్‌ను కూడా ప్రత్యేక ప్రాంతంగా చూపించారు. దాని పశ్చిమ వైపు భారత్, తూర్పు వైపు చైనా సరిహద్దులు ఉన్నట్లు మ్యాప్‌లో పేర్కొన్నారు. ఈ మార్పులు ఎందుకు చేశారన్న దానిపై ఐరాస ఎలాంటి వివరణ ఇవ్వలేదు. జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉన్న నియంత్రణ రేఖ (ఎల్ఓసీ)ని కూడా మ్యాప్‌లో చుక్కల రేఖతో చూపించారు. దీనిపై మ్యాప్ కింది భాగంలో ఐరాస వివరణ ఇచ్చింది. భారత్, పాకిస్థాన్ అంగీకరించిన జమ్మూ కశ్మీర్ ఎల్ఓసీని ఈ చుక్కల రేఖ సుమారుగా సూచిస్తుందని పేర్కొంది. జమ్మూ కశ్మీర్ తుది స్థితిపై సంబంధిత పక్షాల మధ్య ఇంకా అంగీకారం కుదరలేదని తెలిపింది. ప్రపంచంలోని ప్రాంతాలను పటాల్లో మరింత కచ్చితంగా, సమానత్వంతో చూపించాలంటూ ఆఫ్రికన్ యూనియన్ మద్దతుతో తీసుకొచ్చిన 'కరెక్ట ది మ్యాప్' తీర్మానాన్ని ఐరాస సర్వసభ్య సమావేశం గత వారం ఆమోదించింది. ముఖ్యంగా ఆఫ్రికా ప్రాంతాల భౌగోళిక చిత్రణను మరింత సమానంగా చూపించడమే దీని లక్ష్యం. ఈ తీర్మానం చట్టబద్ధంగా అమలు చేయాల్సినది కాదు. అయితే ప్రపంచవ్యాప్తంగా బహుళపక్ష సంస్థలు ఉపయోగించే ప్రామాణిక ప్రపంచ పటాల్లో దీనికి అనుగుణంగా మార్పులు చేసే అవకాశం ఉంది. ఆఫ్రికన్ గ్రూప్ తరఫున టోగో ఈ తీర్మానాన్ని ముందుకు తీసుకెళ్లింది. భారత్ దీనికి మద్దతు తెలిపింది. సమాన విస్తీర్ణాన్ని ప్రతిబింబించే పటాల రూపకల్పన అనే మౌలిక సూత్రానికి మద్దతుగా తాము ఓటు వేసినట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది.

## శాఖలను సమూలంగా
# మార్చాలని అధిష్ఠానానికి చెప్పా



గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సవలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

## మరిన్ని రూట్లలో నైట్ షిఫ్ట్
# బస్సు సర్వీసులు

ప్రయాణికుల విజ్ఞప్తులు, రాత్రిపూట అధిక ట్రాఫిక రద్దీ, ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర వర్గాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఆరు ప్రధాన రూట్లలో రాత్రిపూట ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. అబిడ్స్, లక్డికాపూల్, కేర్ హాస్పిటల్, అన్నపూర్ణ, ఉషాకిరణ్, గుట్లబేగంపేట్, కొండాపూర్ క్రాస్ రోడ్, హఫీజ్‌పేట్, లింగంపల్లి, రామచంద్రాపురం, బీరంగుడి మీదుగా పటాన్‌చెరు వరకు సర్వీసులు.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించిన ఈ రాత్రిపూట సర్వీసుల్లో కేవలం ఏడు రోజుల్లోనే 9,286 మంది ప్రయాణికులు ప్రయాణించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అర్ధరాత్రి వేళల్లో కూడా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ మహానగర ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల నుంచి మరిన్ని కొత్త రూట్లలో రాత్రిపూట బస్సు సర్వీసులు ప్రారంభించాలంటూ విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రి తెలిపారు. ప్రయాణికుల డిమాండ్లను, రద్దీని, రూట్ల అవసరాలను అధికారులు సమగ్రంగా పరిశీలించి భవిష్యత్తులో మరిన్ని ప్రధాన మార్గాల్లో థర్డ్ షిఫ్ట్ సర్వీసులను విస్తరిస్తామని వెల్లడించారు. ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసి, హైదరాబాద్ నగరంలో 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థను దశలవారీగా అభివ ద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## 1000 డప్పులతో కేసీఆర్
# ఫాంహౌస్ ముట్టడి

కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ కార్యకర్తలు, దళిత సంఘాలు తరలి వెళ్లిన నేపథ్యంలో తీవ్ర పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వారిని మార్గ మధ్యలోనే పోలీసులు అడ్డుకుంటున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్ పిలుపునివ్వగా ప్రభుత్వమే పోలీసుల సాయంతో కాంగ్రెస్ నేతలను ప్రోత్సహిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఫామ్ హౌస్ వద్దకు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. దళితులను అవమానించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ నిరసన చేపట్టింది. దీని కోసం దళిత సంఘాల నేతలు భారీగా బయలుదేరారు. గజ్వేల్ నియోజకవర్గవ్యాప్తంగా మాత్రమే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వెయ్యి మంది డప్పు కళాకారులతో సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ ముందు నిరసనకు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. డప్పుల మోతతో దళిత నేతల నిరసన : వరద రాజాపూర్ మీదుగా కేసీఆర్ ఫాంహౌస్ సమీపానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు నిలువరించారు. దీంతో పోలీసులు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. కేసీఆర్ ఫాంహౌస్‌కు అరకిలోమీటర్ దూరంలో డప్పుల మోతతో నిరసన తెలిపారు. బారికేడ్లను తోసుకుని కేసీఆర్ ఫాంహౌస్ వైపు దూసుకెళ్లేందుకు నిరసనకారులు యత్నించారు. నిరసనకారులను వెనక్కి తీసుకువచ్చిన పోలీసులు అదుపు చేసే క్రమంలో పలువురు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. రెండున్నర గంటలపాటు కేసీఆర్ ఫాంహౌస్ సమీపంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉద్రిక్తత నేపథ్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో పాటు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వరదరాజాపూర్ మీదుగా ఫాంహౌస్ సమీపానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేటీఆర్, హరీశ్ రావు అరెస్టు : ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అక్కడ ఉద్రిక్తతల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా ఎమ్మెల్యేలు వెళ్లారు. ఎర్రవల్లి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హకీంపేట వద్ద పోలీసులు అరెస్టు చేశారు. హకీంపేట వద్ద పోలీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాగ్వాదానికి దిగారు. కేటీఆర్‌ను బోయిన్‌పల్లి పీఎస్‌కు, హరీశ్‌రావును జవహర్‌నగర్ పీఎస్‌కు తరలించారు. కేసీఆర్‌పై దాడి చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నిస్తుంటే పోలీసులే సహకరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అంతకు ముందు వారిని పోలీసులు అడ్డుకోవడంతో హరీశ్ రావు, కేటీఆర్ పాదయాత్ర చేసుకుంటూ ఎర్రవల్లికి వెళ్తామని కారు దిగారు. కొంత దూరం నడిచిన అనంతరం మల్కాజిగిరి సీపీ ఆధ్వర్యంలో కేటీఆర్‌ను అరెస్టు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ వద్ద సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ స్వయంగా వచ్చి భద్రత బలగాల ఏర్పాటును పరిశీలించారు.
అసెంబ్లీలో స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల రగడ : స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల పట్ల శాసనసభ, మండలిలో ఉద్రిక్త వాతావరణంలో చర్చలు జరిగాయి. బీఆర్ఎస్‌ను దళితుల వ్యతిరేక పార్టీ అని మంత్రులు, శాసనసభ సభ్యులు సంభోదించారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దళితుల పట్ల అహంకారపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ డిప్యూటీ సీఎంగా ఉన్న తాటికొండ రాజయ్యను కారణం చెప్పకుండా మంత్రి వర్గం నుంచి తొలగించారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీలు తాతా మధుపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించాయి.

# కేసీఆర్ హత్యకు కుట్ర

హకీంపేట వద్ద కేటీఆర్, హరీశ్‌రావులను నిలిపివేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కేసీఆర్ ఇంటి వైపు వెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులకు అనుమతి ఇచ్చారా అని కేటీఆర్ పోలీసులను ప్రశ్నించారు. కేసీఆర్ నివాసం వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని పోలీసులు వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గలేదు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు బొల్లారం చౌరస్తా నుంచి ఎర్రవల్లి వైపు పాదయాత్రగా బయలుదేరారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని జవహర్‌నగర్, బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్లకు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై ద ష్టి పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల ద ష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందనీ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వం తన విధానాలను మార్చుకునే వరకు, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల తీరుపైనా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించడానికే సభను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఒక రోజు రాజకీయ విమర్శలకు కేటాయించి, మిగిలిన సమయాన్ని ప్రజా సమస్యలపై చర్చించేందుకు వినియోగించాలని సూచించారు. దళితులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే



దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. దళితబంధు పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటివరకు నిధులు ఇవ్వలేదని విమర్శించారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌తో మేడ్చల్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా బలగాలను మోహరించారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స చేస్తున్నారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సభలో సమస్యలు చర్చించకుండా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి గొంతు పిసికితే రేవంత్ రెడ్డికి కనపడలేదని, మహిళ ఎమ్మెల్యేలు ఫిర్యాదు ఇస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు ఏమనుకుంటారోనన్న జ్ఞానం లేదా అని నిలదీశారు. రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కౌరవులకు పట్టిన గతి కాంగ్రెస్‌కు పడుతుందని హరీశ్ వ్యాఖ్యానించారు. బీజేపీ సభ్యులు ప్లకార్డులతో అసెంబ్లీలోకి వెళ్లారన్న హరీశ్, దీన్నిబట్టే బడే భారు చోటే భారు బంధం అర్థం అవుతోందన్నారు. సీఎం చేతకాని తనం వల్ల క్రాప్ హాలిడే ఇచ్చే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడతామని స్పష్టంచేశారు. ఎవరిది అసభ్యకర భాష, ఎవరిది విక త భాష అని ప్రజలు గమనిస్తున్నారు. కేసీఆర్ ఇంటి మీద ముఖ్యమంత్రి దాడికి ఉసిగొల్పారు. దీనిపై కేంద్రం జోక్యం చేసుకోవాలి. రేవంత్ రెడ్డి ఎప్పుడూ కేసీఆర్ చావును కోరుకుంటారు. ఎమ్మెల్యేల చేత కేసీఆర్ చావాలని మాట్లాడిస్తున్నారు. రేవంత్ రెడ్డి అండతోనే ఎమ్మెల్యే శంకర్ కేసీఆర్‌పై మాట్లాడారు. శంకర్‌పై కేసుపెట్టాలి, సభ్యత్వం రద్దు చేయాలని అన్నారు. కాగా బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కేటీఆర్ సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించిన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు అక్కడికి భారీగా చేరుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణులు కూడా రావడంతో ఇరు వర్గాల మధ్య నినాదాలు, వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ఇరువర్గాలు రాళ్లు, కుర్చీలు విసురుకోవడంతో ఆ ప్రాంతం అంతా రణరంగంగా మారిపోయింది. పరిస్థితి అదుపు తప్పడంతో కొందరు కార్యకర్తలు కుర్చీలు, రాళ్లు విసురుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ పార్టీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. అరెస్ట్ చేసిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళన కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ శ్రేణులు కూడా అక్కడికి చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఒకరిపై ఒకరు నినాదాలు చేసుకుంటూ కార్యకర్తలు ముందుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తోపులాట చోటుచేసుకోగా, పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చినట్లు సమాచారం. రాళ్లు, కుర్చీలతో పరస్పరం దాడులు జరిగినట్లు ప్రత్యక్షంగా ఉన్నవారు చెబుతున్నారు. ఈ ఘటనలో పలువురికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఘర్షణలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు కార్యకర్తలు గాయపడినట్లు సమాచారం.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు ఊరట

అయితే పోలీసులు కోరిన రిమాండ్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలను మంగళవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిని నాంపల్లి కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్ కోరారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం పోలీసుల రిమాండ్ అభ్యర్థనను తోసిపుచ్చింది. ఇద్దరికీ వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేయాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున వ్యక్తిగత పూచీకత్తు సమర్పించడంతో పాటు రెండు షశ్యూరిటీలు ఇవ్వాలని ఆదేశించింది. అవసరమైన పూచీకత్తు, షశ్యూరిటీలు సమర్పించిన తర్వాత వారిద్దరినీ విడుదల చేయాలని పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. దీంతో న్యాయపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎమ్మెల్సీలు విడుదల అయ్యారు. విచారణ సందర్భంగా అసెంబ్లీ వద్ద సోమవారం చోటుచేసుకున్న ఘటనకు సంబంధించిన ద శ్యాలను అసెంబ్లీ లీగల్ టీమ్ కోర్టు ద ష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వాటిని పరిశీలించిన అనంతరం న్యాయస్థానం ఇరుపక్షాల వాదనలు విన్నది. ఎమ్మెల్సీల తరపు న్యాయవాదులు ఈ కేసులు రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా నమోదు చేశారని వాదించినట్లు తెలుస్తోంది. రిమాండ్‌ను తిరస్కరించి తమ క్లయింట్లను విడుదల చేయాలని కోర్టును కోరారు. మరోవైపు పోలీసులు కేసు నమోదు చేసిన కారణాలను కోర్టుకు వివరించారు. ఇదిలా ఉండగా.. అసెంబ్లీ వద్ద సోమవారం చోటుచేసుకున్న



ఘటనకు సంబంధించి తెలంగాణ హైకోర్టులోనూ పరిణామాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని, ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఎదుట బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలిపారని.. ప్రభుత్వ వ్యతిరేక రాతలతో కూడిన నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారని అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించినట్లు తెలుస్తోంది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే పోలీసులు వారిని అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాదించింది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు నిబంధనలు ఉల్లంఘించారని.. నిషేధాజ్ఞలను పాటించలేదని ఏజీ కోర్టు ద ష్టికి తీసుకెళ్లారు. విధుల్లో ఉన్న పోలీసులు, మహిళా కానిస్టేబుళ్లను నెట్టివేయడంతో పాటు దూషించారని ప్రభుత్వం ఆరోపించింది. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉన్నప్పటికీ, స్పీకర్ ఆదేశాల మేరకే పోలీసులు వారిని అడ్డుకున్నారని ఏజీ వివరించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. సోమవారం హైదరాబాద్ లో అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టిన నిరసన ప్రదర్శనల సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ జీ ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అరెస్ట్ అయ్యారు. కొద్దిసేపటి కిందటే పోలీసులు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వారిని అదుపులోకి తీసుకున్నారు. నారాయణ గూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అసెంబ్లీ స్పీకర్ ఓఎస్డీ పోలేపల్లి వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. బీఎన్ఎస్ సెక్షన్ 352, 3(5), ఎస్సీ/ఎస్టీ చట్టంలోని సెక్షన్లు 3(1)(ఆర్), 3(2)(వీఏ), 3(2)(7) కింద కేసు నమోదు చేశారు. దీనికి అనుగుణంగా కొద్దిసేపటి కిందటే వారిని అదుపులోకి తీసుకున్నారు. తాతా మధు అరెస్ట్ సమాచారం తెలుసుకున్న వెంటనే పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు చేరుకున్నారు. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ తాతా మధు పార్టీ నాయకులను ఉద్దేశించి చెప్పడం కనిపించింది.

## తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెండ్

ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు శాసనమండలిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తర్వాత శాసనమండలి ఛైర్మన్ మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. తీర్మానానికి ఆమోదం లభించిన తర్వాత తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిని ప్రస్తుత సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత మండలి సమావేశాన్ని వాయిదా వేశారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీలు చేసిన వ్యాఖ్యల వ్యవహారాన్ని శాసనసభ కూడా తీవ్రంగా పరిగణించింది. తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ తీర్మానం చేసింది. తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టారు. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహిళల ఎదుట అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలను కూడా సభ ఖండించింది. బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత వహించాలని, స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తీర్మానంలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని శాసనమండలి ఛైర్మన్‌కు పంపించారు. దీనిపై మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు మరో తీర్మానం ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటింగ్ అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ నిర్ణయం వెలువడింది.

## నగరంలో మరో భారీ ఫ్లైఓవర్

**హైదరాబాద్,సెప్టెంబర్8 (సింగిడి)**
హైదరాబాద్ నగరంలో కీలక ప్రాంతమైన ఐటీ కారిడార్‌లో ట్రాఫిక సమస్యకు చెక పెట్టేందుకు హెచ్ఎండీఏ ఒక కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మించబోతోంది. ఈ కొత్త కారిడార్‌ను బంజారాహిల్స్ నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు నిర్మించనున్నారు. తాజాగా ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం హెచ్ఎండీఏ టెండర్లను ఆహ్వానించింది. అర్హులైన కాంట్రాక్టర్లు ఈ నెల 22 లోపు బిడ్లు దాఖలు చేయాలని పేర్కొంది. టెండర్లు ఖరారయ్యాక నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఈ కొత్త కారిడార్‌ను బంజారా హిల్స్ రోడ్డు నంబరు 12లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి హెచ్ఎండీఏ దాదాపు రూ.1,656 కోట్లు ఖర్చు చేయనుంది.

# పరకాలపరీక్ష

### పరకాల టికెట్ చుట్టూ ముదిరిన వివాదం... రేవూరికి రేవంత్ బహిరంగ మద్దతు
### క్రమశిక్షణ చర్యలతో కొండా వర్గంపై ఒత్తిడి.. కాంగ్రెస్‌లో మారుతున్న సమీకరణాలు
### కొండాల స్థానిక పట్టు.. రేవూరి రాజకీయ బలం

పరకాల టికెట్ వ్యవహారం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలను మరింత బయటకు తెచ్చింది. వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగంగా పిలుపునివ్వడం.. ఆ తర్వాత కొండా సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ కొండా సురేఖకు నోటీసులు ఇవ్వడం.. ఇలా పరిణామాలు వేగంగా మారాయి. దీంతో పరకాల సీటు చుట్టూ కొండా వర్గం, రేవూరి వర్గం మధ్య ఆధిపత్య పోరు మరింత స్పష్టమైంది. **హైదరాబాద్ బ్యూరో (సింగిడి)**

**పరకాల టికెట్ చుట్టూ పెంట**
పరకాల నియోజకవర్గంలో కొండా కుటుంబానికి ఉన్న రాజకీయ నేపథ్యం ఒకవైపు.. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్థానిక బలం మరోవైపు ఉంది. వచ్చే ఎన్నికల్లో రేవూరినే మరోసారి బరిలోకి దింపాలన్న రేవంత్ వ్యాఖ్యలతో ఈ విభేదాలు మరింత బహిర్గతమయ్యాయి.

**రేవంత్ లెక్కలో రేవూరి**
పరకాల సభలో ప్రస్తుత ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం పిలుపునివ్వడం.. ఆయనకు నాయకత్వం నుంచి ఉన్న మద్దతును స్పష్టం చేసింది. దీంతో వచ్చే ఎన్నికల టికెట్ విషయంలో రేవూరి ముందంజలో ఉన్నారన్న అంచనాలు బలపడ్డాయి.

**కొండా వర్గంపై ఒత్తిడి**
రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా సుస్మిత చేసిన విమర్శలు పార్టీ క్రమశిక్షణ అంశంగా మారాయి. సుస్మితకు పార్టీ సభ్యత్వం లేకపోవడంతో.. ఆమె వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ నుంచి వివరణ కోరారు. అనంతరం క్రమశిక్షణ చర్యల వ్యవహారం మరింత తీవ్రతరం కావడంతో కొండా వర్గంపై ఒత్తిడి పెరిగింది.

**పరకాలలో కొండా పట్టు**
పరకాలతో కొండా కుటుంబానికి పాత రాజకీయ అనుబంధం ఉంది. కొండా సురేఖ గతంలో ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం కూడా తమ వర్గానికి స్థానికంగా బలమైన అనుచరగణం ఉందని కొండా వర్గం చెబుతోంది. దీంతో అక్కడి వ్యక్తిగత ప్రభావం, వర్గాల సమీకరణం వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది.

**కొండా తర్వాత రేవూరి బలం**
రేవూరికి సీఎం రేవంత్‌రెడ్డి మద్దతు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ.. ఎన్నికల సమయానికి స్థానిక వర్గాలు, వ్యక్తిగత అనుచరగణం, కొండా కుటుంబ ప్రభావం వంటి అంశాలు కీలకం కానున్నాయి. అందుకే పార్టీ అండ ఒక్కటే గెలుపును నిర్ణయించదు. నియోజకవర్గంలోని స్థానిక లెక్కలు కూడా ఫలితాన్ని ప్రభావితం చేయనున్నాయి.



**పరకాలే పరీక్ష**
ఒకవైపు రేవంత్ నాయకత్వం.. మరోవైపు రేవూరి రాజకీయ బలం.. ఇంకోవైపు కొండా కుటుంబానికి ఉన్న స్థానిక అనుబంధం.. ఈ మూడు అంశాలు వచ్చే ఎన్నికల సమీకరణాలను ప్రభావితం చేయనున్నాయి. ఇప్పటివరకు చోటుచేసుకున్న పరిణామాలు వ్యక్తిగత విభేదాలకే పరిమితం కాకుండా.. టికెట్, స్థానిక ఆధిపత్యం, కాంగ్రెస్‌లో వర్గాల బలాబలాల పోరుగా మారాయి.



## వైసీపీ సీనియర్ నేత బొత్స మేనల్లుడు
# చిన్న శ్రీను టీడీపీలో చేరిక

ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. వైసీపీ నుంచి ఇంకా చాలామంది నేతలు టీడీపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో చిన్న శ్రీను, ఆయన కుమార్తె సిరి సహస్ర టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బేబినాయన, అదితి గజపతిరాజు, కళా వెంకట్రావు వంటి పలువురు ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత రెండేళ్లుగా అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగుపెడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, విజయనగరం జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకునే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతూ ఏపీని ప్రథమ స్థానంలో నిలబెట్టే వారి ప్రయత్నంలో నేను కూడా భాగస్వామిని కావాలనుకుంటున్నాను. ఈ అభివృద్ధి యజ్ఞంలో పాలు పంచుకోవాలనే తపనతోనే టీడీపీలో చేరాను" అని వివరించారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ముందు జగన్‌కు స్వాగతం పలికిన మీరు, ఇంత సడన్‌గా పార్టీ మారడానికి కారణమేమిటని విలేకరులు ప్రశ్నించగా.. గత రెండేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగం కావాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని బదులిచ్చారు. "వైసీపీ నుంచి ఇంకా ఎవరైనా వస్తారా?" అన్న ప్రశ్నకు, "ఇంకా వస్తారు.. చాలామంది వస్తారు" అని ఆయన నొక్కి చెప్పడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లాకు వెళ్లాక మరిన్ని విషయాలు పూర్తిస్థాయిలో వెల్లడిస్తానని తెలిపారు.

## ప్రధాని పర్యటనలో
## తుపాకీ కలకలం

వారిలో ఒకరు తాను ప్రధానమంత్రి కార్యాలయం అధికారినని చెప్పుకున్నట్లు సమాచారం. అతని వద్ద నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అధికారిక వివరాల ప్రకారం, ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ప్రాంగణంలో ఈ ఇద్దరిని గుర్తించారు. నకిలీ గుర్తింపు కార్డుతో ఉన్న వ్యక్తిని 24 ఏళ్ల రోహన్ పరేఖ్‌గా గుర్తించారు. అతనితో పాటు ఉన్న అంగరక్షకుడి వద్ద తుపాకీ ఉన్నట్లు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. భద్రతా సిబ్బంది తనిఖీల్లో గుర్తింపు కార్డు అనుమానాస్పదంగా కనిపించడంతో పరిశీలించగా అది నకిలీదని తేలింది. నకిలీ గుర్తింపు కార్డును ఎలా సంపాదించాడు తాను అధికారినని ఎందుకు చెప్పుకున్నాడు తుపాకీతో ఉన్న బాడీగార్డుతో కలిసి ప్రధాని కార్యక్రమం జరిగే ప్రదేశంలోకి ఎందుకు రావడానికి ప్రయత్నించారు అనే అంశాలపై ముంబై క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. అయితే, ప్రస్తుతానికి ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకునే ఉద్దేశంతో వారు అక్కడికి వచ్చినట్లు ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ సెప్టెంబర్ 8న సాయంత్రం 5:45 గంటల సమయంలో ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక ఫెస్ట్ 2026ను ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు జరిగే ఈ ఏడో ఎడిషన్‌లో ఫైనాన్స్ భవిష్యత్తు, ఏజెంటిక , టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సమ్మిళితంపై చర్చలు జరగనున్నాయి. అంతకు ముందు ప్రధాని గుజరాత్‌లోని వడోదరలో రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివ ద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, జాతికి అంకిత కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందులో రూ.20,700 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లోని 326 రూట్ కిలోమీటర్ల 3 కీలక విభాగాలు ఉన్నాయి.ప్రధాని ముంబై పర్యటనకు ముందు నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీతో ఇద్దరు వ్యక్తులు పట్టుబడటం భద్రతా వ్యవస్థను అప్రమత్తం చేసింది. ఈ ఘటన వెనుక అసలు ఉద్దేశం ఏంటన్నది క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తులో తేలాల్సి ఉంది.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం Singidi బుధవారం 09-9-2026

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 8 (సింగిడి):** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 56 ఫిర్యాదులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 27 కాగా, మిగిలిన శాఖలకు చెందినవి 29 వినతులు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా అర్జీలను పరిష్కరించాలని, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సత్వర సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన "మట్టి గణపతిని పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 14న రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలు పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని కోరారు.

వేడుకల్లో సహజసిద్ధమైన రంగులు, పర్యావరణహిత అలంకరణలను మాత్రమే వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా సంబంధిత శాఖలు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- అమీన్‌పూర్ డీసీకి బీఆర్ఎస్ నేతల వినతిపత్రం



**రామచంద్రపురం, సెప్టెంబర్ 8 (సింగిడి):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం డీసీని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను విస్మరించిందని ఆరోపించారు. రైతులకు రైతుభరోసా, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, రైతు కూలీలకు భరోసా వంటి పథకాలను పక్కనబెట్టారని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం పూర్తిస్థాయి అమలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు, విద్యార్థులకు విద్యాభరోసా, పింఛన్ల పెంపు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, బూన్, పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, నర్సింహ, జంగయ్య యాదవ్, అజీముద్దీన్, గౌస్, ఖుతుబుద్దీన్, సురేందర్, చిన్న దిలీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సేవయే లక్ష్యంగా పనిచేస్తాం

ఎఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (సింగిడి):** రైతు సేవయే లక్ష్యంగా పనిచేస్తున్నామని వికారాబాద్ ఏ ఎం సీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశాన్ని తెలంగాణ శాసనసభపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతి తో చైర్మన్ చాపల. శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మల్లేశం మరియు డైరెక్టర్లు వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ స్పీకర్ చేతుల మీదుగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. సమావేశంలో రైతులు ధాన్యన్ని అమ్మిన తరువాత వివిధ కారణాల వల్ల తమ సొంత ఊర్లకు వెళ్లే సమయంలో ఆలస్యం జరుగుతే అదేవిదంగా తుఖాల్లో ఆలస్యం జరిగిన రైతులు బస చేసేందుకు వీలుగా రైతు విశ్రాంతి భవనము నిర్మించడానికి తీర్మానం చేశామని తెలిపారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ గోడలు నిర్మించాలని రైతులు కూర్చోవడానికి వీలుగా మార్కెట్ యార్డులో బెంచీలు ఏర్పాటు చేయాలనీ తీర్మానం చేసారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ విధాలా వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం రైతులతో కలసి పాలకవర్గం సభ్యులు మార్కెట్ యార్డులో ఉచిత భోజనం కార్యక్రమం రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా రైతులు ఉచిత భోజనం పెట్టడం పట్ల చైర్మన్ ను మరియు సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లు విజేందర్ రెడ్డి, ప్రభాకర్, పాండురంగారెడ్డి, రంగారెడ్డి, రమేష్ నాయక్, రాజునాయక్, పాపిరెడ్డి, మిర్యానం సురేష్, నాగిరెడ్డి,బీమయ్య, వట్టం నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి

నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (సింగిడి):** ప్రజా సమస్యలను శాసనసభలో ప్రస్తావించేందుకు నల్ల చొక్కాలతో అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకోవడాన్ని భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజలచే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాసనసభలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధం అన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి పై పోలీసులు దురుసుగా, అమానుషంగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనపై హైకోర్టు జోక్యం చేసుకుని ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవద్దని, శాసనసభ వ్యవహారాల్లో స్పీకర్ అధికారాలే కీలకమని స్పష్టం చేయడం ప్రభుత్వ వైఖరికి చెంపపెట్టు లాంటిదన్నారు. ఎమ్మెల్యేలు సభా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తీసుకునే అధికారం శాసనసభ స్పీకర్‌కే ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. పోలీసులకు తమ పరిధిని దాటి ప్రజలచే ఎన్నికైన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే అధికారం లేదని కోర్టు ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి. మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని హైకోర్టు ఆదేశించడం ఈ ఘటన తీవ్రతను తెలియజేస్తోంది. అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లపై పోలీసులు తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని డీజీపీని కోర్టు ఆదేశించింది. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను తక్షణమే మానుకోవాలి. ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తే ప్రజాప్రతినిధుల హక్కులను గౌరవించాలి. మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, జరిగిన ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని కాలరాయడం సరికాదని హితవు పలికారు. ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై..
# బిఆర్ఎస్ శాంతియుత ర్యాలీ

ముందస్తు అరెస్ట్‌లు



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (సింగిడి):** బి ఆర్ ఎస్ పిలుపుమేరకు నిత్య కార్యక్రమంలో భాగంగా సోమవారం కూడా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో శాంతి యుత ర్యాలీలు, నిర్వహించారు. అసెంబ్లీ ముందు జరిగిన పరిణామాలతో బి ఆర్ ఎస్ నాయకులు పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేశారు. అనంతరం విడుదల చేశారు. మోమిన్‌పేటలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి పాత బస్టాండ్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. అనంతరం పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డబ్బాని వెంకట్, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిష్టయ్య, మాజీ రైతుబంధు అధ్యక్షుడు మహమ్మద్ ఆజీజ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## రసాయన శాస్త్రంలో కళ్యాణి మల్లాదికి పీహెచ్.డీ.



**పటాన్చెరు, సెప్టెంబర్ 8 (సింగిడి):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కళ్యాణి మల్లాది డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కొత్త పైరిమిడిన్ ఆధారిత కార్బోసైక్లిక్ న్యూక్లియోసైడ్, ఫ్యూజ్డ్ హెటెరోసైక్లిక్ ఉత్పన్నాలు: సంశ్లేషణ, ఇన్-సిలికో, మధుమేహ నిరోధక, సూక్ష్మక్రిమి నిరోధక మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, మధుమేహ నిరోధక, సూక్ష్మజీవ నిరోధక అనువర్తనాలకు సంభావ్యత ఉన్న నూతన పిరిమిడిన్-ఆధారిత సమ్మేళనాల అభివృద్ధిని అన్వేషిస్తుందని తెలియజేశారు. ఈ అధ్యయనం అనేక ఆశాజనకమైన --గ్లూకోసిడేస్ నిరోధకాలను గుర్తించిందన్నారు. వీటిలో ఎంపిక చేసిన సమ్మేళనాలు బలమైన నిరోధక చర్యను, అనుకూలమైన మాలిక్యులర్-డాకింగ్ ప్రొఫైల్స్ ను, గణనీయమైన యాంటీ బాక్టీరియల్ చర్యను, ఆశాజనకమైన డ్రగ్-లైక్ నెస్, ఏడీఎంఈ, టాక్సిసిటీ లక్షణాలను ప్రదర్శించినట్టు తెలిపారు. మధుమేహం, సూక్ష్మజీవుల సంక్రమణలకు సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన చికిత్సా అభ్యర్థుల కోసం జరుగుతున్న అన్వేషణకు ఈ పరిశోధన దోహదపడుతుందని వివరించారు. డాక్టర్ కళ్యాణి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పరిశోధనకు ఆమె చేసి గణనీయమై కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ రాంబాబు గుండ్లను కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేదింటి బిడ్డ సంజనకు డాక్టర్ సీటు

- ఘనంగా సన్మానించిన గ్రామపంచాయతీ



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (సింగిడి):** పేద, అణగారిన వర్గాల కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదివి ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఎన్కతల గ్రామానికి చెందిన సంజనను గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం సంజనను శాలువాతో సత్కరించి, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సంజన ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం ఆమె కుటుంబానికే కాకుండా మొత్తం ఎన్కతల గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సవాళ్లు ఎన్ని ఎదురైనా పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సంజన తన విజయంతో నిరూపించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, ముఖ్యంగా యువతులు సంజనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. చదువే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంలో ఎలాంటి వెనుకడుగు వేయకూడదని అన్నారు. సంజన విజయం గ్రామంలోని మరెంతో మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, ఆమె బాటలో మరిన్ని కుటుంబాల నుంచి విద్యార్థులు ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్య అందని రోజుల్లోనే వారికి విద్య, సమానత్వం, హక్కులు కల్పించేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నతమైన పోరాటం చేశారని గుర్తుచేశారు. మహిళలు చదువుకుంటేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ బలంగా విశ్వసించారని అన్నారు. మహిళలకు విద్యా హక్కు, సమాన హక్కులు, గౌరవంగా జీవించే అవకాశాల కోసం అంబేద్కర్ చేసిన కృషి ఫలితంగానే నేడు సంజన వంటి ఎంతోమంది మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి వైద్యులు, ఇంజనీర్లు, అధికారులు వంటి ఉన్నత స్థానాలకు ఎదుగుతున్నారని మల్లేశం అన్నారు. "అవకాశం లభిస్తే అణగారిన వర్గాల పిల్లలు కూడా ఆకాశమే హద్దుగా ఎదగగలరని సంజన నిరూపించిందన్నారు. ఒకప్పుడు మహిళలకు చదువు అందని పరిస్థితులు ఉన్న ఈ దేశంలో, నేడు ఒక గ్రామీణ యువతి ఎంబీబీఎస్ సీటు సాధించి డాక్టర్‌గా ఎదగబోతుండటం అంబేద్కర్ ఆశయాలకు ప్రతిబింబమన్నారు. సంజన విజయం కేవలం ఒక విద్యార్థి విజయం కాదని గ్రామీణ, అణగారిన వర్గాల యువతలో కొత్త ఆశలను నింపే విజయం" అని కట్టెల మల్లేశం అన్నారు. సంజన భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆమె విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి గ్రామం నుంచి మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్‌తో పాటు గ్రామ పెద్దలు, యువత, ప్రజలు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రముఖ నాయకులు లంబడి సురేష్, శనేశ్వర ఆలయం కమిటీ చైర్మన్ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామపంచాయతీ సభ్యులు మేతరి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు డప్పు పోచయ్య, తలారి ఆనంద్ గ్రామపంచాయతీ సిబ్బంది, పలు యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు భవిష్యత్తుకు బంగారు బాట వేయాలి

జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో, సెప్టెంబర్ 8 (సింగిడి):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సోమవారం రోజున 9 సంవత్సరాల బాబును తెలంగాణ రాష్టం కరీంనగర్ జిల్లాకు చెందిన సింగిల్ పేరెంట్( మహిళా ) కి జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా దత్తతను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లితో మాట్లాడుతూ అబ్బాయిని బాగా చదివించాలన్నారు. అబ్బాయికి ఇష్టమైన రంగంలో ప్రోత్సహం ఇవ్వాలన్నారు. బాబు బంగారు భవిష్యత్తుకు బాట వేసే పూర్తి బాధ్యత దత్తత తీసుకున్న వారిదే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద , జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము , శిశు గృహ సామజిక కార్యకర్త రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో, సెప్టెంబర్ 8 (సింగిడి):** పర్యావరణ పరిరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా ప్రజలకు తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన పర్యావరణాన్ని పరిరక్షణ సంబంధించి పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి వారు వినాయకులను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసినవి పూజించడం వలన చెరువులు, కాలువలు కలుషితం అవుతున్నాయని మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఎస్డీసీ సుదర్శన్ రెడ్డి, అర్ సి పురం పిసిబి టి. రవీందర్, ఏ ఓ రాజ్ కుమార్, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, ఆర్ సి పురం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

- ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 8 (సింగిడి):** జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కరానికై సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ., వారితో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో తమ సమస్యకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి సమస్యలకు చట్టపరమైన పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

కూన శ్రీశైలం గౌడ్ హామీ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (సింగిడి):** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్‌లోని తన నివాసంలో నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, మంచినీరు, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణం లతోపాటు తదితర పనులను చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వివరించిన కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మరికొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని నూతనంగా ఎన్నికైన పి.ఎం.రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండు వారి కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభాతవన సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 9-9-2026

# ఎడిటోరియల్

Editorial

### రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా

## ఫ్యూచర్ సిటీ కదిలేనా

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్కప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌలిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌలిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌలిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

# ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

### భారీగా పెరిగిన సైనిక వ్యయం
### సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా

**వాషింగ్టన్:** ఇరాన్‌పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక




కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ. 2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్గ ÷టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్
కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యూ రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు, ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్స్ట్ ఎఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

## భద్రతా మండలిలో మరోమారు పాక్ దుర్నీతి

### గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి
### నరమేధం చేసే పాక్‌కు మాట్లాడే హక్కులేదని విమర్శలు

**న్యూఢిల్లీ, (సింగిడి):** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భం గా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్‌పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు. తన సొంత ప్రజల పైనే బాంబులు వేస్తూ, జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడటంలో పెద్ద ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు.

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

### ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం



**న్యూఢిల్లీ,(సింగిడి):** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారం టైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణా త్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుప త్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయా లని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచిం చింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. కాంగోతో పాటు ఉగాండా, కెన్యా వంటి పొరుగు దేశాలకు కూడా వైరస్ వ్యాపించినట్లు సమాచారం. వందలాది మంది అనుమానిత లక్షణాలతో వైద్య పర్యవేక్షణలో ఉన్నారు.


# దళిత జన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

### భాగ్యరెడ్డి వర్మ జయంతి

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు.

దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 - ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు.

మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు



బోధనలు చేసేవారు.

ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు. 1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు.

భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు.

భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రపత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి.

ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు నైజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు.

1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితులైన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు. 1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది.
1933 కల్లా ఆది - హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు.

భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో అర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు.

1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మోతున్నది.
భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు.

అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు హేయమైన చర్య



- అక్రమ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు
- కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్




**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (సింగిడి) :** అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ నేతల మనోధైర్యాన్ని పోరాటాన్ని ఆపలేరని ఇలాంటి వాటికి భయపడేది లేదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఫామ్ హౌస్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు పిలుపునిస్తే వారిని అరెస్టు చేయకుండా మమ్మల్ని ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో ఉండి పోరాటం చేస్తున్న టిఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అని ఇలాంటి వాటితో ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిత్యం ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తామని భయపడే ప్రసక్తి లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ కౌన్సిలర్లు ఫెరోజ్ చింతల శ్రీని వాస్ పొన్నగంటి రాము కొలుగూరి సురే ష్ పోల్సాని వేణు రావు మంద రాజేష్ నియోజకవర్గం మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ నుంచే పెట్రోలింగ్ వాహనం చోరీ

### రాత్రంతా వాహనంలో చక్కర్లు ఎల్కతుర్తి వద్ద ప్రమాదంతో వెలుగులోకి




**కరీంనగర్, సెప్టెంబర్8(సింగిడి):** కరీంనగర్ జిల్లాలో దొంగలు ఏకంగా పోలీస్ స్టేషన్‌నే టార్గెట్ చేశారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఉంచిన పెట్రోలింగ్ వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తి అర్ధరాత్రి చోరీ చేసి, రాత్రంతా అదే వాహనంలో తిరిగినట్లు తెలుస్తోంది. మంగళవారం తెల్లవారుజామున వరంగల్ వైపు వెళ్తుండగా ఎల్కతుర్తి వద్ద వాహనం ప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ నుంచే రక్షణ వాహనం చోరీకి గురికావడంపై విమర్శలు, వ్యక్తమవు తున్నాయి. అయితే వాహనాన్ని చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది.

## నేత్రదానం మహాదానం.. ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి

### అపోహలను వీడి నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలి

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, సెప్టెంబర్8(సింగిడి):** నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెంచి, కార్నియా అంధత్వాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ప్రతిజ్ఞ చేయాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవం, జాతీయ నేత్రదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసన్ నేత్ర బ్యాంక్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నేత్రదాన అవగాహన సదస్సు, అవగాహన నడక నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసన్ కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజల్లో నేత్రదానంపై ఉన్న అపోహలు, అపార్థాలను తొలగించి, మరణానంతరం నేత్రదానం ద్వారా మరో వ్యక్తి జీవితంలో వెలుగులు నింపవచ్చనే సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్నియా అంధత్వాన్ని తగ్గించేందుకు ప్రజలను నేత్రదానానికి ప్రోత్సహించే 'స్కాన్ చేసి ప్రతిజ్ఞ' కార్యక్రమాన్ని మేయర్ ప్రశంసించారు. కరీంనగర్‌తో పాటు పొరుగు జిల్లాల నుంచి నేత్రదాతల కార్నియాలను సేకరించేందుకు ఆసుపత్రిలో 24 గంటలూ నేత్ర సేకరణ సాంకేతిక నిపుణుల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నేత్రదాన ఉద్యమానికి వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మైథిలి, డాక్టర్ టి. హరిత గౌడ్, డాక్టర్ శ్రీలేఖ నేత్రదానంపై ఉన్న అపోహలను నివృత్తి చేస్తూ అవగాహన కల్పించారు. అనంతరం నేత్రదాతల కుటుంబ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను మేయర్ సన్మానించారు. కార్యక్రమంలో వాసన్ కంటి ఆసుపత్రి కేంద్ర నిర్వాహకులు వంశీ, వాసన్ నేత్ర బ్యాంక్ ఉప ప్రధాన నిర్వాహకులు అరవింద్, సీనియర్ సిబ్బంది కిరణ్, ఆసుపత్రి సిబ్బంది, నేత్రదాతల కుటుంబ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా మహిళ నేతలకు ఘోర అవమానం

### మహిళలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా

### బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలి

### మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్



**జమ్మికుంట, సెప్టెంబర్ 8(సింగిడి) :** అసెంబ్లీ సాక్షిగా టిఆర్ఎస్ మహిళా నేతలను ఘోరంగా అవమానించడం సిగ్గుమాలిన చర్య అని వెంటనే సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి వచ్చిందని హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ జమ్మికుంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి విజయ అన్నారు. మంగళవారం మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ జమ్మికుంట మాజీ కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో సుమారు 200 మంది మహిళలతో ప్రభుత్వానికి వ్యకంగా నినాదాలు చేస్తూ ఆమె ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మహిళ నేతలపై కాంగ్రెస్ నాయకులు పోలీసులతో అసెంబ్లీ సాక్షిగా అవమానకరంగా చేసిన కొన్ని చర్యలకు సభ్య సమాజం తలదించుకుంటుందని ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదా అని ఆమె మండిపడ్డారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆమె హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలు మహిళలకు క్షమాపణ చెప్పకపోతే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# కౌశిక్‌రెడ్డి దమ్ముంటే రాజీనామా చెయ్.. ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం

- ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి నీకు లేదు
- ఎమ్మెల్యే పదవికి కౌశిక్ అనర్హుడు
- దళిత స్పీకర్‌ను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్‌ది
- మీడియా సమావేశంలో మండిపడ్డ ప్రణవ్




**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (సింగిడి):** దళితులపై కపట ప్రేమ నటిస్తూ దళిత బంధు నిధులను ఆపింది ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని అసెంబ్లీ సాక్షిగా దళిత స్పీకర్ను అవమానపరిచిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుందని 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడా పెట్టుకోవడానికి సమయం కేటాయించిందని ఆయన మండిపడ్డారు. దళితులపై ప్రేమ ఉంటే ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్పుగా పనిచేసిన కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులను ఎందుకు విడుదల చేయలేదని ఆయన ప్రశ్నించారు.

**దమ్ముంటే రాజీనామా చెయ్ ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం**

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తను రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాజీనామా చేయాలని గతంలో సవాలు చేశాడని ప్రణవ్ పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి స్థాయికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ బరిలోకి దిగితే మీ సత్తా ఏంటో ప్రజలు నిరూపిస్తారని దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో మళ్లీ పోరాటం చేయాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను మేము నెరవేర్చినట్లు ప్రజాక్షేత్రంలో నిరూపిస్తామని మేము అమలు చేయలేదని నీవు నిరూపించగలవా అని సవాల్ చేశారు. చేతగాని మాటలు మాట్లాడితే సహించేది లేదని కేవలం కల్వకుంట్ల కుటుంబం మెప్పు పొందడానికి ఒక బౌన్సర్ గా పని చేస్తున్న కౌశిక్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో దళితులు నిన్ను రాళ్లతో కొట్టి దగ్గరలో ఉందని జోష్యం చెప్పారు. దళితుల పట్ల మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని మీ ప్రభుత్వ హయాంలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని దళితులను మహిళలను గౌరవించే సంస్కారం కాంగ్రెస్ పార్టీకి ఉందని నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు.

**స్పీకర్ కన్నీటికి కారణం మీరు కాదా..**

సభ్య సమాజం తలదించుకునే విధంగా చట్టాలను తయారు చేసే శాసనసభలో శాసనసభ అధిపతి దళిత నేత గడ్డం ప్రసాద్ ను అసభ్య పదజాలంతో దూషించిన చరిత్ర మీది అని ఒక స్పీకర్ తన సీటులో కూర్చొని కన్నీరు పెట్టిన చరిత్ర కల్పించిన ఘనత మీకే దక్కుతుందని ప్రణవ్ మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆధార అభిమానాలు పుష్కలంగా లభిస్తున్నాయని అది చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే అసత్యపు ఆరోపణలను చేస్తూ తన రాజకీయ భవిష్యత్తు కోసం పబ్బం గడుపుకుంటున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు జిల్లా కార్యదర్శి మొలుగూరి సదయ్య మహిళా కాంగ్రెస్ నేతలు వేముల పుష్పలత తో పాటు పలువురు మహిళా నేతలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

- అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి
- గణపతి నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి
- హుజురాబాద్ ఏసిపి వాసం శెట్టి మాధవి



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (సింగిడి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు లో నిర్వహించే వినాయక నిమజ్జనం స్థలాన్ని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి మంగళవారం సందర్శించారు. మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తహసిల్దార్ సుధాకర్ తోపాటు వివిధ శాఖల అధికారులు నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకునే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వినాయక మండప నిర్వాహకులు అధికారులకు సహకరించాలని త్వరలోనే పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామని కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని వీలైనంత త్వరగా నిమజ్జనం చేసుకోవాలని తెలిపారు.

**నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు**
**– మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**

పట్టణ ప్రజల సౌకర్యార్థం నాయిని చెరువు పై వినాయక నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. గతంలో ఎక్కడైతే నిమజ్జనం చేశామో అదే స్థానంలో మళ్లీ నిమజ్జనం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు మున్సిపల్ సిబ్బందికి అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, నిమజ్జన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని మూడు క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామని అవసరాన్ని బట్టి మరిన్ని తెప్పిస్తామని ప్రజలు క్రమ పద్ధతిలో నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. ఈసారి నీటి కొరత ఉన్నందున చెరువు లోపలికి ఎవరిని అనుమతించడం లేదని మున్సిపల్ సిబ్బంది మాత్రమే నిమజ్జనం చేస్తారని దీనికి నిర్వాహకులు సహకరించాలని కోరారు. నాయిని చెరువు పై నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ కౌన్సిలర్లు పొన్నగంటి రాము పొన్నగంటి విష్ణువర్ధన్ మంద రాజేష్ కొలుగూరి సురేష్ తోపాటు విద్యుత్ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ ఎస్సై రవి మున్సిపల్ ఏఈ వికాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ తోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలకు కేసీఆర్ ఇచ్చిన శిక్షణ ఇదేనా?

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు, అసెంబ్లీ వద్ద గందరగోళంపై కేసీఆర్ సమాధానం చెప్పాలి
- సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 8(సింగిడి):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ గూండాయిజం, రౌడీయిజం చేయాలని, కుసంస్కారంగా మాట్లాడాలని శిక్షణ ఇచ్చారా అని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వ్యవహరించిన తీరును ప్రజలు ఖండిస్తున్నారని అన్నారు. కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు కేసీఆర్ తన నివాసంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారని, అనంతరం అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విలువలకు తిలోదకాలు ఇస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గ సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తారని ప్రజలు ఆశిస్తే, పోలీసులతో ఘర్షణకు దిగడం, నిబంధనలకు విరుద్ధంగా నల్ల దుస్తులతో శాసనసభకు రావడం ఏమిటని ప్రశ్నించారు. దళితుడైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాల్సినవని అన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల బీఆర్ఎస్ నేతలకు గౌరవం లేదని ఆరోపించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో జిల్లా ప్రతిష్ఠ దెబ్బతింటోందని నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజలు వారి వ్యవహారశైలిని గమనిస్తున్నారని, పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున తగిన విధంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, వారి పదవులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాలపై కేసీఆర్ స్వయంగా శాసనసభకు హాజరై సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పర్వతం మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, దండి రవీందర్, కుర్రపోచయ్య, యనమల మంజుల, ముల్కల కవిత, అష్టపురం తిరుమల, ఎండి చాంద్, ఫజల్, జ్యోతి రెడ్డి, బత్తుల రాజ్ కుమార్, కీర్తి కుమార్, బుర్ర గంగయ్య, జిలుకర రమేష్, షెహెన్షా, ఖలీల్, లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి, సాయిరాం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై పారదర్శకంగా విచారణ జరగాలి

- బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు



**జమ్మికుంట, సెప్టెంబర్ 8(సింగిడి):** జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ లో జరిగిన అవినీతి పై పత్రిక సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ లో జరిగిన అవినీతిని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రణవ్ బాబు పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కౌన్సిల్ తీర్మానం లేకుండా కింది స్థాయి అధికారులు నిధులు దుర్వినియోగం చేసినట్లయితే, దానికి కమిషనర్ మున్సిపల్ చైర్మన్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యులు అవుతారని, మున్సిపాలిటీ నిధులకు కమిషనర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా వ్యవహరిస్తారని , తీర్మానం లేని బిల్లులు, అక్రమ చెల్లింపులు లేదా ఫండ్ విడుదలపై నిఘా పెట్టడం కమిషనర్ ప్రాథమిక విధి. అప్పటి కమీషనర్, చైర్మన్ లకి తెలియకుండా కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశం లేదని, వారిపై చర్యలు తీసుకోకుండా కింది స్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవడంలో ఏసీబీ, విజిలెన్స్ అధికారులపై అనుమానాలు వ్యక్తం చేశారు, కోట్ల రూపాయల అవినీతి పై విజిలెన్స్ అధికారులు విచారణ పేరుతో ఆరునెలల పాటు కాలయాపన చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు, కేవలం 32 లక్షల రూపాయలు మాత్రమే రికవరీ చేయాలని, కింది స్థాయి సిబ్బందిని బాధ్యులు చేయడం ద్వారా అప్పటి కమీషనర్, చైర్మన్ లకి విజిలెన్స్ అధికారులకు ఏమైనా లోపాయికారీ ఒప్పందం కుదిరిందా అని అనుమానం వ్యక్తం చేశారు, జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన భారీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ మున్సిపాలిటీని అవినీతి కూపంగా మార్చితే ఊరుకునేది లేదని తక్షణమే ఈ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా మరియు ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షులు ఆకుల రాజేందర్, బచ్చు శివన్న, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆడువాల శ్రీధర్, కేస స్వరూప, గరెపల్లి నిరూపరాణి, ఆకుల తిరుపతి, పల్లపు రవి, కొండ్లె నగేష్, గంగాభవాని, పుల్లూరి ప్రశాంత్, రాయబారపు సురేష్, బల్సుకూరి రాజేష్, శ్రీవర్తి అఖిల్, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, పోలు వెంకటేష్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (సింగిడి):** మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన కన్నూరి మొగిలి(50) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కూతురు రమ్య తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలోని ఓ పారాబైల్డ్ మిల్లులో పనులు చేసేవాడు. ఈ క్రమంలో గత నెల 29న మిల్లులో డస్ట్ మిషిన్ సరి చేస్తున్న క్రమంలో అదుపుతప్పడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితున్ని ప్రాథమికంగా చికిత్స చేయించి వరంగల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు కూతురు రమ్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.



## బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (సింగిడి):** బిఆర్ఎస్వి జమ్మికుంటపట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి యత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు నరేష్ అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మీద కేటీఆర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ కి నిరసన తెలిపేందుకు ప్రతిపక్ష హోదాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళితే బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పైన అనుచితంగా ఆడ ఎమ్మెల్యేను చూడకుండా ఇష్టం వచ్చినట్టుగా చేయడానికి నిరసిస్తూ ప్రభుత్వం దగ్ధం చేయడానికి ప్రయత్నం చేసినట్లు వారి పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేష్టలు సరైన పద్ధతి కాదని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు నెరవేర్చాలని అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదని తెలంగాణ ఉద్యమం కోసం బరితెగించి కొట్లాటలు చేశామని పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని అలాంటిది తెలంగాణ తెచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగాసే హరీష్ బి ప్రశాంత్ వార్డు అధ్యక్షులుఎం సలీం మల్లికార్జున్ శ్రీనివాస్ అబ్రార్ సన్నీ రాజు సిద్ధూ రమేష్ కౌశిక్ వినయ్ శివ తదితరులు పాల్గొనడం జరిగింది

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్

- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి
- స్టీల్ భోజనం ప్లేట్లను అందించిన కౌన్సిలర్ దంపతులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని బీసీ హాస్టల్‌ను 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న అల్పాహారం, భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి చదువుకు సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం హాస్టల్‌లోని 50 మంది విద్యార్థులకు భోజనం చేసేందుకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ మాట్లాడుతూ, తమ హౌసింగ్ బోర్డు ప్రజల ఆశీస్సులతో విద్యార్థి దశ నుంచే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, తమ వంతుగా పేద ప్రజలకు, విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ప్రజాప్రతినిధులుగా సేవలందించే అవకాశం లభించిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు, విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ నరేష్, స్వరాజ్, రాజేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
09-9-2026

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు నిర్వహించాలి

- సెప్టెంబర్ 23న ప్రధాన నిమజ్జనం
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, సెప్టెంబర్ 8(సింగిడి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల నుంచి సెప్టెంబర్ 23న జరిగే ప్రధాన నిమజ్జనం వరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలమ్‌తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కరీంనగర్ నగరంతో పాటు హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్, విద్యుత్, తాగునీరు, వెలుగులు, పారిశుధ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నిమజ్జన కేంద్రం వద్ద అవసరమైన మేరకు బారికేడ్లు, క్రేన్లు, వెలుగులు, వైద్య శిబిరం, 108 వాహనం, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. క్రేన్లకు అదనపు డ్రైవర్లు, యంత్రాల




మరమ్మతు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ తీగల సవరణ వంటి పనులను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎత్తైన విగ్రహాల తరలింపుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి మండపం తప్పనిసరిగా నమోదు చేసుకోవడంతో పాటు అత్యవసర సేవల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని తెలిపారు. మండపాల సమీపంలో మద్యం విక్రయాలను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తుందని, ప్రజలు స్వయంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోకుండా విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారా కనెక్షన్లు పొందాలని కలెక్టర్ సూచించారు.

**ప్రత్యేక నియంత్రణ కేంద్రం...**

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలమ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగరంలోని విగ్రహాలను మానకొండూరు, కొత్తపల్లి, చింతకుంట ప్రాంతాల్లో నిమజ్జనం చేయనున్నట్లు వెల్లడించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్, విద్యుత్, మున్సిపల్, వైద్య తదితర శాఖల అధికారులతో ప్రత్యేక నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండపాలు, నిమజ్జన ప్రాంతాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేలా ఈ వ్యవస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని, విగ్రహాల తరలింపు వాహనాలు, ఊరేగింపు మార్గాలను ముందుగానే ఖరారు చేసుకోవాలని సీపీ సూచించారు. గణేష్ ఉత్సవ సమితి, శాంతి కమిటీ ప్రతినిధులు నిమజ్జన కేంద్రాల వద్ద రోడ్లు, వెలుగులు, క్రేన్లు, గజ ఈతగాళ్లు, పడవలు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కోరారు. ఉత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, ఏసీపీలు వెంకటస్వామి, విజయ్‌కుమార్, యాదగిరిస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజగోపాల్‌రావు, ఇతర జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, శాంతి కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి..

### ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పణ



**కరీంనగర్, సెప్టెంబర్8 (సింగిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వైఫల్య పాలన సాగిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం.. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని కోరుతూ ప్రత్యేకంగా రూపొందించిన వినతిపత్రాన్ని అంబేద్కర్‌కు సమర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కోర్టు చౌరస్తా మార్మోగింది. బీఆర్ఎస్ నాయకుడు నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రంలో ప్రజాపాలన పూర్తిగా అటకెక్కిందని విమర్శించారు. వారం రోజులుగా చేపట్టిన ఆందోళనల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అంబేద్కర్ ఆశీస్సులతోనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఏడో రోజు వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. అసెంబ్లీకి ప్రజాస్వామ్యబద్ధంగా వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా వ్యవహరించడాన్ని ఆయన ఖండించారు. ప్రజా సమస్యలను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పోలీసుల అణచివేతకు నిరసనగా మిర్యాలగూడలో భారీ నిరసన



**మిర్యాలగూడ సెప్టెంబర్ 8(సింగిడి):** అసెంబ్లీకి వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడంతో పాటు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై పోలీసులు వ్యవహరించిన అణచివేత ధోరణికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరికి నిరసనగా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం మిర్యాలగూడ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి, పోలీసుల అణచివేత చర్యలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం, నాయకులపై పోలీసులతో అణచివేత చర్యలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ప్రతిపక్షాల గొంతును నొక్కడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ప్రతిపక్షాల హక్కులను పరిరక్షించేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన విజయసింహ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎండి. మగ్దుం పాషా, ఎండి. మాజీద్, పద్మశెట్టి కోటేశ్వర రావు, గంగుల బిక్షం, రావూరి సుధాకర్, చంద్రశేఖర రావు, రవి, దుర్గాప్రసాద్, మట్టపల్లి సైదులు యాదవ్,, ఎండి. షోయబ్, యర్రమల్ల దినేష్, చౌగాని బిక్షం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జానయ్య, జక్క నాగేశ్వరరావు, సూర్య నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, పిసికె ప్రసాద్, ఎలకాని రమణ, పాశం నరసింహారెడ్డి, పులి జగదీష్, వింజం శ్రీధర్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, షహనాజ్ బేగం, పెరుమాళ్ళ ధనమ్మ, లలిత, శ్రీను నాయక్ , తుమ్మల ఫణి కుమార్, ఎండి గయాజ్,, ఆయిల్ శ్రీను, ఇక మణిదీప్, శ్రీనాథ్ , పిన్న బోయిన శ్రీనివాస్ యాదవ్ , మదర్ , జిడిఆర్ జానీ, ఎస్డి, శంకర్ నాయక్, మస్తాన్, నూనె రవికుమార్, ముబిన్, ఖలీల్, మలవత్ రవీందర్ నాయక్, జీవన్, వల్లంపట్ల వినోద్, మర్రి అంజిబాబు, చందు యాదవ్, ఏలుగుబెల్లి,, నాగరాజు, నర్ర ముకేశ్ చౌదరి, గోపి, నగేష్ చంటి శ్రీకాంత్ కిరణ్ అంజి అనిల్, జనాపాల కిరణ్, నాకు నాయక్, హన్ను, వీరయ్య, ఇమ్రాన్, సందీప్, దీ=నా నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు ఇన్‌చార్జిలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన, కలెక్టర్‌కు వినతిపత్రం




**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 8(సింగిడి):** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాల న పై బీఆర్ఎస్ ఆందోళనను కొన సాగిస్తోంది. నల్గొండలో నిర్వహించిన నిరసన కార్య క్రమం రాజకీయంగా వేడెక్కింది. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నల్ల గొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కం చర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జె డ్పీ మాజీ చైర్మన్ బండా నరేం ద ర్‌రెడ్డితో కలిసి పార్టీ ముఖ్య నా యకులు, కార్యకర్తలు పెద్ద సం ఖ్యలో జిల్లా కలెక్టర్ కార్యాలయా నికి చేరుకున్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సుమారు 300 మందికి పైగా బీఆర్ఎస్ నా యకులు, కార్యకర్తలు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యా రెంటీలను వెంటనే అమలు చే యాలని, అలాగే ప్రకటించిన 420 హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల పాలన పూర్తయి నా ప్రజ లకు ఇచ్చిన హామీల అ మలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరో పించారు. హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో ప్రభుత్వానికి ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరిం చారు.

**అసెంబ్లీ ఘటనలపై తీవ్ర నిరసన**

కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరు కునే ముందు బీఆర్ఎస్ నాయ కులు అసెంబ్లీ వద్ద చోటుచేసు కున్న ఘటనలను ప్రస్తావిస్తూ పె ద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశా రు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎ మ్మెల్యేలను పోలీసులు అడ్డుకో వడం, మాజీ మంత్రి హరీశ్‌రావు, మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని ఆరోపిస్తూ ప్ర భుత్వానికి వ్యతిరేకంగా నినా దా లు చేశారు. అలాగే సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకం డ్ల జగదీశ్ రెడ్డిపై దాడి జరిగింద ని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ పరి ణామాలు ప్రజాస్వామ్య విలువ లకు విరుద్ధమని వారు విమర్శిం చారు. ఈ సందర్భంగా కంచర్ల భూపా ల్‌రెడ్డి, బండా నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశా రు. కాంగ్రెస్ పార్టీకి "పోగాలం దా పురించిందని", అందుకే ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాక్షస పాలనను తలపించేలా వ్యవహ రిస్తోందని ఆరోపించారు. ఈ కా ర్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మ న్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలి, రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, నల్గొండ మున్సి పల్ మాజీ చైర్మన్ మందడి సైదిరె డ్డి, అభిమన్యు శ్రీనివాస్, మైనం శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, నగర పార్టీ అధ్యక్షుడు భువనగిరి దే వేందర్, మారగోని గణేష్, బా ణావత్ దీప్లా, గోపగోని స్వాతి, రాజశేఖర్, దొడ్డి రమేష్, పెరిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందూరి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాసరెడ్డి, పల్లె రంజి త్, పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి, పెరిక కరణ్, జయరాజ్, గం జి రాజేందర్, మాతంగి అమర్, దండంపెల్లి సత్తయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొ న్నారు.

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు



**కోదాడ, సెప్టెంబర్ 8(సింగిడి):** అనంతగిరి మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి మూడు దరఖాస్తులు అందాయి. 14 మంది అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి వచ్చిన సమస్యలను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తుల్లో ఒకటి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు, ఒకటి ఎస్సీ కార్పొరేషన్‌కు, మరొకటి రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

### ఆలేరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



**ఆలేరు, సెప్టెంబర్ 8(సింగిడి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆలేరులో బీఆర్ఎస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హామీల అమలును ప్రశ్నిస్తూ నల్లచొక్కాలు ధరించి అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. మహిళా నాయకులను సైతం పోలీసులు బలవంతంగా తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని, అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, సెక్రటరీ జనరల్ ఉండే సంపత్, కౌన్సిలర్లు యాట శివ, పాకాల మౌనిక, హరీశ్, బీజని మధుకుమార్, మాజీ కౌన్సిలర్ బేతి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 8(సింగిడి):**



భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ అసెంబ్లీకి వెళుతున్న ప్రతిపక్ష శాసన సభ్యులపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని నెట్టివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు ఉందని గుర్తు చేశారు. నిరుద్యోగులు రైతులు ఉద్యోగులు మహిళలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తుంటేే వారిని అడ్డుకొని అరెస్టు చేయడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామకూరి మహేందర్ వంశీ సతీష్ నవీన్ ఉదయ్ నరసింహ రవి నవనీత్ వెంకట్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సమీక్ష ప్రతివారం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 8(సింగిడి):** మండల ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతివారం మండలంలో సమీక్షించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు .సుమారు( 88) మంది దరఖాస్తుదారులు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు, అధికారులకు విజ్ఞాపనలు అందజేశారు. ఈ దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాక ఉద్యోగ, ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత జిల్లా కలెక్టర్ ఎప్పటిలాగే జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణ పురోగతిని పెంచాలన్నారు. జారీచేసిన ప్రతి నోటీసును ఏ ఈ ఆర్ ఓ లు విచారణ నిర్వహించాలని, ఓటరు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి విచారణ అనంతరం బిఎల్ఓ ,సూపర్వైజర్ల ద్వారా అప్లోడ్ చేయించాలని చెప్పారు. వి బి జి రాంజీ కింద నీటినిలువ కట్టడాలు, సోక్ పిట్లు, పర్కులేషన్ ట్యాంకులు మంజూరు చేయడం జరిగిందని, వాటన్నిటి పై సమీక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరునాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను పూర్తి చేయాలని, ఈ విషయంలో నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమం వేగవంతం చేసి పూర్తి చేయాలని చెప్పారు .గుడిసెల్లో నివసించే వారికి సంబంధించిన వివరాలు రెండు నియోజకవర్గాలకు సంబంధించి పూర్తిగా వచ్చాయని, తక్కిన నియోజకవర్గాల వివరాలు కూడా పంపించాలని అన్నారు. చేయూత పెన్షన్లకు సంబంధించి పరిశీలన వివరాలను సమర్పించాలన్నారు. టి బి ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాలో టీబిని నిర్మూలించడంలో భాగంగా తక్షణమే జిల్లా, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ను ఆదేశించారు. టీబిని నివారించేందుకు తీసుకునే చర్యలపై ప్రతి మండలంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, జిల్లాలో ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 1368 మంది టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, టీబిని పూర్తిగా తగ్గించడంలో భాగంగా తీసుకోబోయే చర్యలపై ముందుగా ప్రాథమిక స్థాయి సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి మండలంలో నలుగురు లేదా ఐదు మందితో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం కారణంగా టీబి వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల ప్రభుత్వం తరఫున టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు .టీబి వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు జిల్లా, మండల స్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పించాలని ,టిబి నిర్మూలనలో భాగంగా ముందుగా టీబి వచ్చేందుకు అవకాశం ఉన్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహించడం, టీబి సోకిన వారికి నిరంతర చికిత్స చేయడం, చనిపోయే వారి శాతం తగ్గించడం, అలాగే టీబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# పోలీస్ కొలువులకు.. ఉచిత శిక్షణ

- 350 మంది అభ్యర్థులకు శారీరక, రాత పరీక్షలు
- అర్హత సాధించిన వారికి 70 రోజుల పాటు డేస్ స్కాలర్, గ్రౌండ్ కోచింగ్
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్పీ సంకీర్త్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 8(సింగిడి):** పోలీస్ శాఖ ఉద్యోగ నోటిఫికేషన్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లా యువతకు ఉచిత శిక్షణ అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు శారీరక పరీక్షలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న సుమారు 350 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం సింగరేణి హైస్కూల్‌లో రాత పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సింగరేణి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రాత పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఎస్పీ అభ్యర్థులతో మాట్లాడి వారి సన్నద్ధతను తెలుసుకున్నారు. ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**70 రోజుల పాటు ఉచిత శిక్షణ**

శారీరక, రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు 70 రోజుల పాటు ఉచిత డేస్ స్కాలర్ క్లాసులతో పాటు గ్రౌండ్ కోచింగ్ అందించనున్నట్లు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగం సాధించే లక్ష్యంతో కష్టపడి చదవడంతో పాటు శారీరకంగా సిద్ధం కావాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సంకీర్త్ ఆకాంక్షించారు. ఉద్యోగం సాధించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడంతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్, ఆర్ఐలు రత్నం, సంతోష్ కుమార్, కాశీరాం, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల కోసం.. ఛలో హైదరాబాద్

- సెప్టెంబర్ 10న ఇందిరాపార్క్ వద్ద హక్కుల సాధన సభ
- భారీగా తరలిరావాలని టీజీఈ జేఏసీ పిలుపు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 8 (సింగిడి):** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్--ఉద్యోగుల హక్కుల సాధన సభ' ను విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బూరుగు రవి, కన్వీనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని మెరుగైన ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలనీ ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల చెల్లింపులకు నెలకు రూ. 2,000 కోట్లు కేటాయిం చాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలనీ ఎన్ ఈ హెచ్ ఎస్ ను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన, ఇంకా అమలు కాని మిగిలిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలనీ సెప్టెంబర్ 10న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే సభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. "మన హక్కుల సాధన కోసం.. మన భవిష్యత్తు కోసం.. ఛలో హైదరాబాద్.. కదలిరండి.. విజయవంతం చేయండి" అంటూ పిలుపునిచ్చారు. సన్నాహక సమావేశంలో డీఎంహెచ్‌వో మధుసూదన్, టీఎన్‌జీవో జనరల్ సెక్రెటరీ దశరథ రామారావు, షఫీ, ఎస్.కె. అబ్బాస్, కుసునపు కిరణ్ కుమార్, నక్క తిరుపతి, మందల రవీందర్ రెడ్డి, పెండ మధుసూదన్, కొత్త కుమార్, తిరుపతి రెడ్డి, సేవా నాయక్, భార్గవ్‌తో పాటు భాగస్వామ్య సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ర్యాలీ



**మిర్యాలగూడ సెప్టెంబర్ 8(సింగిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సమావేశమై కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ, బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్, మండల పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి, మండల పరిషత్ లో ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మలకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబునాయక్, ఎండి. మగ్దుం పాషా, ఎండి. మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం, చంద్రశేఖరరావు, రవి, దుర్గాప్రసాద్, మట్టపల్లి సైదులు యాదవ్, ఎండి. షోయబ్, యర్రమల్ల దినేష్, చౌగాని బిక్షంగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జానయ్య, జక్క నాగేశ్వరరావు, సూర్య నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, పిసికె ప్రసాద్, ఎలకాని రమణ, పాశం నరసింహారెడ్డి, పులి జగదీష్, వింజం శ్రీధర్, షహనాజ్ బేగం, పెండ్యాల పద్మ, కోదాటి రమా, పెరుమాళ్ళ ధనమ్మ, లలిత, శ్రీనునాయక్ , తుమ్మల ఫణికుమార్, ఎండి. గయాజ్, ఆయిల్ శ్రీను, ఇక మణిదీప్, శ్రీనాథ్ , పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ , మధార్ , జిడిఆర్ జానీ, ఎస్డి, శంకర్ నాయక్, మస్తాన్, నూనె రవికుమార్, ముబిన్, ఖలీల్, మాలోత్ రవీందర్ నాయక్, జీవన్, వల్లంపట్ల వినోద్, మర్రి అంజిబాబు, చందు యాదవ్, ఏలుగుబెల్లి, నాగరాజు, నర్ర ముకేశ్ చౌదరి, దీ=నా నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు ఇన్‌చార్జిలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్జునతో ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?

## చెడు కొలెస్ట్రాల్, గుండె సమస్యలపై గాండీవం..!



నేటి ఆధునిక జీవనశైలిలో మార్పులు, ప్రజల ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో అధిక కొలెస్ట్రాల్ సమస్య కూడా పెను ముప్పుగా మారింది. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణం అవుతుంది. ఇది రక్త ధమనుల్లో పేరుకుపోయి, రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ధమనుల్లో పేరుకుపోయే కొవ్వును ప్లేక్ అంటారు. దీని కారణంగా గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. అందుకే చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవాలి. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవడానికి ఆయుర్వేదంలో ఎన్నో పరిష్కారాలు ఉన్నాయి. అందులో ఒకటి అర్జున బెరడు. దీంతో కొలెస్ట్రాల్ తగ్గించుకోవడం ఎలాగో ఇక్కడ తెలుసుకుందాం..

నిపుణుల అభిప్రాయం ప్రకారం, అర్జున బెరడులో వివిధ యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు ఉంటాయి. ఈ సమ్మేళనాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది గుండెను బలోపేతం చేస్తుందని, రక్త నాళాలను శుభ్రపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అర్జున బెరడుతో తయారుచేసిన కషాయం లేదా నీటిని మీరు తాగొచ్చు. ఇది సిరల్లో పేరుకుపోయిన చెత్తను క్రమంగా తొలగిస్తుంది.

అర్జున బెరడు కషాయం గుండెకు చాలా ప్రయోజనకరం. ఇది గుండె కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇంకా, మెరుగైన రక్త ప్రవాహం గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అర్జున బెరడు అధిక రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయకారిగా పనిచేస్తుంది. ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనిని తీసుకునే ముందు మీరు నిపుణుడిని సంప్రదించాలి. ఎందుకంటే ఇది ప్రయోజనాలు, అప్రయోజనాలు రెండింటినీ కలిగి ఉంటుంది.

**అర్జున బెరడును ఎలా ఉపయోగించాలి..**



అర్జున బెరడు పొడి ఒక టీ స్పూన్ తీసుకోవాలి. దీనికి ఒక గ్లాస్ నీరు తీసుకోవాలి. ముందుగా అర్జున బెరడు, లేద పొడిని తీసుకుని ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా నానబెట్టండి. ఉదయం 7 నిమిషాల పాటు సన్నని మంటమీద మరిగించాలి. ఆ తరువాత దానిని వడకట్టి ఖాళీ కడుపుతో గోరువెచ్చగా తాగండి. 6 నుండి 8 వారాల పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల తేడా కనిపిస్తుంది.

**అర్జున బెరడు ప్రయోజనాలు:**
అర్జున బెరడులో ఫ్లేవనాయిడ్స్, టానిన్లు, ట్రైటెర్పెనాయిడ్స్, సపోనిన్లు వంటి ఫైటో కెమికల్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటుగా, అర్జునోలిక్ యాసిడ్, గల్లిక్ యాసిడ్, ఎలాజిక్ యాసిడ్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అర్జున్ బెరడులో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఈ లక్షణాలు కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గించడంలో సాయపడతాయి. అర్జున బెరడు అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.



అంతేకాదు.. తరచుగా విరేచనాలు, జీర్ణసమస్యలతో బాధపడేవారికి అర్జున బెరడు మంచి ఔషధంగా పనిచేస్తుంది.. ఇందులో ఉండే టానిన్లు అస్ట్రింజెంట్ లక్షణాల్ని కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడంలో సాయపడతాయి. పైగా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శరీరంలోని మంట, వాపుని తగ్గిస్తుంది.

**ఎవరు జాగ్రత్తగా ఉండాలి?**
నిపుణుల అభిప్రాయం ప్రకారం, గుండె లేదా రక్తపోటు మందులు తీసుకునేవారు దీనికి దూరంగా ఉండాలి. మీరు దీన్ని తాగాలనుకుంటే, వైద్యుడిని సంప్రదించండి.

# 10రోజుల్లో స్లిమ్ పక్కా!



జొన్నల్లో ఐరన్, కాల్షియం, పొటాషియం, పాస్పరస్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిలోని ఫైబర్ వల్ల కొంచెం తిన్నా కడుపు నిండుగా అనిపిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది, ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచిది. జొన్నలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి. ఇవి రక్తంలోని షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరగకుండా అదుపులో ఉంచుతాయి. వీటిని తీసుకోవడం వల్ల ఫిట్‌గా కూడా మారతారు.

జొన్నలు తింటే శారీరక లాభాలతో పాటు మానసిక సమస్యలు కూడా దూరమవుతాయి. జొన్నల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు , మినరల్స్ రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జొన్నల్లో విటమిన్స్ థయామిన్, నియాసిన్, ఫోలేట్స్, రిబోఫ్లేవిన్స్‌లు ఉంటాయి. ఇవి మొత్తం ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. గోధుమలు లేదా ఇతర ధాన్యాలు పడని వారు నిరభ్యంతరంగా ఈ జొన్న ఇడ్లీలను తీసుకోవచ్చు. తయారీ కూడా చాలా సులువు. జొన్నలు ఉపయోగించడం వల్ల శరీరానికి కావాల్సిన అధిక పీచు పదార్థం లభిస్తుంది. ఇలాంటి ధాన్యాలు జీర్ణక్రియను మెరుగు పరచడమే కాకుండా, శరీరానికి నెమ్మదిగా శక్తిని అందిస్తూ రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.



**తయారీ విధానం:**
ముందుగా జొన్న రవ్వను, మినపప్పును విడివిడిగా 5 నుండి 6 గంటల పాటు నానబెట్టాలి. నానిన పప్పును మెత్తగా రుబ్బి, అందులో జొన్న రవ్వను కలిపి ఇడ్లీ పిండిలా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా పులియబెట్టడం చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల పిండిలో మంచి బాక్టీరియా వృద్ధి చెంది జీర్ణశక్తిని పెంచుతుంది. ఇక ఆ మరుసటి రోజు ఉదయం సాధారణ ఇడ్లీల మాదిరిగానే ఆవిరి మీద ఉడికిస్తే వేడివేడి జొన్న ఇడ్లీలు రెడీ.

చాలామంది జొన్న ఇడ్లీలు గట్టిగా ఉంటాయని భావిస్తారు. కానీ సరైన పద్ధతిలో పులియబెడితే ఇవి చాలా మెత్తగా వస్తాయి. వీటిని అల్లం పచ్చడి, పల్లీల చట్నీ లేదా సాంబార్‌తో తీసుకుంటే రుచి అద్భుతంగా ఉంటుంది.





### భోజనం చేసిన కాసేపటికే

# మళ్లీ ఆకలిగా అనిపిస్తుందా?

## జాగ్రత్త.. డేంజర్ బెల్స్ మోగినట్లే!

చాలా మందికి భోజనం చేసిన కాసేపటికే ఆకలిగా అనిపిస్తుంటుంది. దీంతో స్వీట్లు వంటి ఇంట్లో ఉన్న డిజర్ట్స్ లాగించేస్తుంటారు. అసలు ఇలా ఎందుకు అనిపిస్తుందో మీరెప్పుడైనా ఆలోచించారా? నిజానికి.. మీ ఒంట్లో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయడం లేదని చెప్పే సూచిక ఇది. ఇది డయాబెటిస్‌కు సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ ప్రకారం తరచుగా ఆకలిగా ఉండటం అనేది శరీరంలోని చక్కెర స్థాయిలలో తేడాల కారణంగా ఇన్సులిన్ పనితీరు బలహీనపడుతుందని సూచిస్తుంది. దీని అర్థం శరీరంలోని ఇన్సులిన్ హార్మోన్ రక్తం నుంచి కణాలకు గ్లూకోజ్‌ను సరిగ్గా అందించలేకపోతుంది. దీని కారణంగా, శరీరానికి సరైన శక్తి లభించదు. దీని వల్ల మెదడు పదే పదే ఆకలిని సూచిస్తుంది. వైద్య పరిభాషలో దీనిని పాలీఫాగియా అంటారు. కాబట్టి డయాబెటిస్ హెచ్చరిక సంకేతాలు ఏమిటి, ఈ రకమైన సమస్యను నివారించడానికి ఏమి చేయాలో నిపుణుల మాటల్లో ఇక్కడ తెలుసుకుందాం..

శరీరంలో డయాబెటిస్ మొదలయ్యే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. చాలా మంది వీటిని సాధారణమైనదిగా విస్మరిస్తారు. కానీ ఇలా చేయడం మంచిది కాదు. ప్రారంభ దశలోనే ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా ఇటువంటి వ్యాధులను నివారించవచ్చు. లేకపోతే డయాబెటిస్ మీ జీవితాన్ని నాశనం చేస్తుంది. దీనికి చికిత్స లేనందున దానిని నియంత్రణలో ఉంచడం చాలా అవసరం.

**మధుమేహాన్ని వచ్చే ముందు కనిపించే లక్షణాలు**

ఆకలి పెరగడంతో పాటు దాహం కూడా పెరుగుతుంది.
తరచుగా మూత్ర విసర్జన.
బలహీనత.
మసక దృష్టి.



**ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంది?**

కుటుంబంలో ఎవరికైనా డయాబెటిస్ ఉంటే
స్వీట్లు తినడం... అధిక బరువు ఉండటం
వ్యాయామం లేకపోవడం
ఒకే చోట ఎక్కువ సేపు కూర్చుని పనిచేయడం

**ఎలా నివారించాలి?**
కొవ్వు తక్కువగా, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి.
ప్రతిరోజూ కనీసం 15 నిమిషాలు వ్యాయామం చేయాలి.
తక్కువ చక్కెర తీసుకోవాలి.
మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.



### పెట్టుబడి అవసరం లేదు..

# రోజుకు 2గంటలు పనిచేస్తే చాలు..

### నెలకు రూ. 1 లక్ష పక్కా.!

వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ, పెట్టుబడి లేదనే ఆలోచన చాలామందిని వెనక్కి లాగుతుంది. అయితే, ఈ ఆధునిక యుగంలో పెట్టుబడి లేకుండానే వ్యాపారాన్ని ప్రారంభించడానికి అనేక ఉచిత ఆన్‌లైన్ సాధనాలు అందుబాటులో ఉన్నాయి.

మొదట, మీ వ్యాపారానికి ఒక బ్రాండ్ పేరును ఎంపిక చేసుకోవడం అవసరం. చీఄఎవటశ్రీఱఇ లాంటి వెబ్‌సైట్‌లు ఈ ప్రక్రియను సులభతరం చేస్తాయి, ఉచితంగా విభిన్నమైన పేర్లను సూచిస్తాయి. తరువాత, సోషల్ మీడియా మార్కెటింగ్ చాలా కీలకం. ఝఅఝ.ఎశీఎ లాంటి ప్లాట్‌ఫామ్‌లు గ్రాఫిక్ డిజైనింగ్ నైపుణ్యాలు లేని వారికి కూడా ఆకర్షణీయమైన సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు రూపొందించడానికి సహాయపడతాయి. ఇది మీ ఉత్పత్తులు లేదా సేవలను ప్రభావవంతంగా ప్రచారం చేయడానికి ఉపయోగపడుతుంది. వెబ్‌సైట్ అవసరం ఉన్న వారికిుఎజూవఎతీఝఎ



వంటి సైట్‌లు ఉచితంగా డ్రాగ్ అండ్ డ్రాప్ పద్ధతిలో వెబ్‌సైట్‌ను డిజైన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయి.

చివరగా, కస్టమర్ల నుండి చెల్లింపులను స్వీకరించడానికి Razorpay, Cashfree లేదా Stripa వంటి పేమెంట్ గేట్‌వేలు ఉన్నాయి. ఇవి మీ బ్యాంక్ అకౌంట్‌కు లింక్ చేసి, కస్టమర్లు వివిధ పద్ధతులలో (క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, యూపీఐ) చెల్లింపులు చేయడానికి వీలు కల్పిస్తాయి. ఈ ఉచిత టూల్స్ సహాయంతో, మీరు మొదట్లో ఎలాంటి పెద్ద పెట్టుబడి పెట్టకుండానే మీ వ్యాపార ఆలోచనను మార్కెట్‌లో పరీక్షించుకోవచ్చు. విజయవంతమైతే, అప్పుడు అవసరమైన రిజిస్ట్రేషన్లు, ఇతర లాంఛనాలకు వెళ్లవచ్చు.

# ఉద్రిక్తతలున్నా రాణించిన సూచీలు..

## సెన్సెక్స్ 900 పాయింట్లు పైకి

స్టాక్ మార్కెట్ Stock Market

***ముంబయి:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు, న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ను నిలిపివేయడానికి సిద్ధమంటూ ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి పేర్కొన్నారంటూ వచ్చిన వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేసింది. దీంతో ఉద్రిక్తతల వేళ వరుస నష్టాలు చవిచూసిన సూచీలు.. లాభాల్లోకి వచ్చాయి. దీంతో ఓ దశలో సెన్సెక్స్ 1100 పాయింట్ల మేర లాభపడింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ. 6 లక్షల కోట్లు పెరిగి రూ. 453 లక్షల కోట్లకు చేరింది.*



సెన్సెక్స్ ఉదయం 79,530.48 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,116.19) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడిన సూచీలు ఇంట్రాడేలో 80,303.83 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 899.71 పాయింట్ల లాభంతో 80,015.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 285.40 పాయింట్ల లాభంతో 24,765.90 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఎన్టీపీసీ, రిలయన్స్, బీఈఎల్ స్టాక్స్ లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర



82.89 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 5150 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**లాభాలకు కారణాలు ఇవీ..**
న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ను ఆపేందుకు ఇరాన్ అంగీకారం తెలిపినట్లు వార్తలు వచ్చాయి. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీతో ఇరాన్ చర్చలకు సిద్ధమైందన్న వార్తలూ యుద్ధం త్వరలోనే ముగియబోతుందన్నసంకేతాలిచ్చాయి. అయితే, ఆ వార్తలను ఇరాన్ ఖండించడం గమనార్హం.
మూడు రోజుల వరుస నష్టాల నేపథ్యంలో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించడంతో మన మార్కెట్ సూచీలు లాభపడ్డాయి.
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు త్వరలోనే చల్లారొచ్చన్న అంచనాలతో ప్రపంచ మార్కెట్లు నేడు రాణించాయి. నిన్న భారీగా పతనమైన దక్షిణ కొరియా కోస్పీ నేడు 9 శాతం మేర లాభపడింది. జపాన్, హాంకాంగ్, చైనా మార్కెట్లు కూడా రాణించడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. నిన్నటి అమెరికా మార్కెట్లు కూడా రాణించాయి.
హర్మూజ్ గుండా వెళ్లే నౌకలకు తక్కువ ధరకే బీమా కల్పిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడమూ మరో కారణం. అవసరమైతే చమురు నౌకలకు అమెరికా నౌకాదళం ఎస్కార్ట్‌గా పంపిస్తామన్నారు.
డాలరుతో రూపాయి విలువ బలోపేతమైంది. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో 92 ఎగువకు చేరిన రూపాయి విలువ మళ్లీ 91.60 స్థాయికి చేరింది. దీనికితోడు రిలయన్స్ వంటి అత్యధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచింది. క్రూడాయిల్ ధరల పెరుగుదల వల్ల (విండ్‌ఫాల్ ట్యాక్స్ విధించకపోతే) రిలయన్స్ కంపెనీ లాభపడుతుందన్న జెఫ్రీస్ నివేదిక కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది.

# తెలంగాణలో.. ప్రజాస్వామ్యం ఖూనీ

కౌరవులుగా వ్యవహరిస్తే
ప్రజాస్వామ్యంలో ఓటమి తప్పదు
అక్రమ నిర్బంధాలతో ఉద్యమాలను అడ్డుకోలేరు
అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ వైఫల్యాలు ఎండగడతాం
పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పై దాడి
చేస్తామనడం సిగ్గుచేటు
మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**జవహర్‌నగర్ (సింగిడి):** తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అసెంబ్లీ సాక్షిగా సీఎం భాష సిగ్గుచేటని మహిళా ఎమ్మెల్యేలను పోలీసులు గొంతు పిసకడం బాధాకరమని ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భద్రత లేదని డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల దృష్టిని మార్చలేరని దుశ్యాసనుడిలా సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని తెలంగాణలో వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ధర్మరాజు లాంటి కెసిఆర్ ఇంటిపై దాడి చేయాలను కోవడం కాంగ్రెస్ కు తగదని తెలంగాణలో శాంతిభద్రతలు శృతి తప్పినాయని రాహుల్ గాంధీకి తెలంగాణలో జరుగు తున్న అరాచకం కనిపిస్తలేదా? అంటూ ప్రభుత్వాన్ని నిలదీ శారు. మాజీసీఎం కేసీఆర్ నివాసానికి హరీష్‌రావు తో సహా పలువురు ఎమ్మెల్యేలు వెళుతుండగా పోలీసులు మంగళవారం అక్రమంగా అరెస్టు చేసి జవహర్ నగర్ సిసిఎస్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ కౌరవుల సభగా నడుస్తుం దని అత్యాచారాలు హత్యలు పెట్రేగిపోతున్నాయని సీఎం హోం మంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని దుయ్యబట్టారు. విద్యార్థులకు జాబ్ క్యాలెండర్ అంటూ గొప్పలు చెప్పిన ప్రభుత్వం నో జాబ్ గ్యారెంటీగా మారిందని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీ పథకాలతో గద్దెనెక్కిన ప్రజా ప్రభుత్వం ఆనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను చురగొన్నదని రైతు భరోసా రైతు బీమా యూరియా దొరకకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు .విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లేకపోవడంతో చదువులకు దూరం అవుతూ చెడు వ్యసనాలకు లోనవుతున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఇస్తామన్న హామీలు వెయ్యి రోజులైనా అమలు కాకపోవడంతో సభలో నిలదీస్తామన్న భయంతోనే డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపాలని తెలిపారు. అనంతరం హరీష్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి వివేకానంద సంజయ్ మాణిక్యరావు ప్రశాంత్ రెడ్డిలను విడుదల చేశారు. అరెస్టు విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్కు చేరుకొని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు మాజీ మేయర్ మేకల కావ్య ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి తో పాటు జవహర్ నగర్ బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నోటీసులు అందుకున్న ఓటరుకు వారు సమర్పించాల్సిన వివరాలు తెలియజేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి శ్రీ దేవసేన



**నల్లగొండ ప్రతినిధి, (సింగిడి):** సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పించాలో ముందే వారికి తెలియజేస్తే హియరింగ్ ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని నల్గొండ జిల్లా ఎన్నికల ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ ఏ. శ్రీదేవసేన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 287, 88 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సర్ క్రియను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో బిఎల్ ఓ, బిఎల్‌ఎలతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల సంఖ్య, మ్యాపింగ్ కానీ ఓటర్లు, జాబితాలో తేడాలున్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, హియరింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ విషయంలో స్థానిక సర్పంచ్, బిఎల్‌ఏలతో సమన్వయం చేసుకో వాలని అన్నారు. నోటీసుల ప్రక్రియ సవ్యంగా నిర్వహించేం దుకు బిఎల్‌ఎలు ,బిఎల్వోలు ఇల్లిల్లు తిరగాలని ,అప్పుడే నోటీసులు జారీ చేసిన వారందరి సమస్యను సులభంగా పరిష్కరిం చవచ్చని తెలిపారు .నోటీసులు జారీ చేసిన అనంతరం బిఎల్వోలు నోటీసు అందుకున్న ఓటర్లు అడిగితే ఎలాంటి దృవపత్రాలు కావాలో చెప్పగలిగే స్థాయిలో ఉండాలన్నారు. నోటీసులు జనరేట్ అయిన వారందరికీ జారీ చేయాలని,అనవసరంగా దగ్గర పెట్టుకోవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఈ ఆర్ ఓ ఎస్ డిసి రమాదేవి, తహసిల్దార్ రమాదేవి, సర్పంచ్ కే. సైదిరెడ్డి, బిఎల్ ఓ ,బి ఎల్ ఏ లు, తదితరులు ఉన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం..

### ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

**కోదాడ, (సింగిడి):** అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ కోదాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో సమగ్ర చర్చకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.





# దళితుడైనందుకే స్పీకర్‌ను అవమానిస్తున్నారా?

గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు క్షమాపణ చెప్పాలి – దళిత సంఘాల డిమాండ్



**సంగారెడ్డి ప్రతినిది (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ గౌరవ స్పీకర్, ప్రముఖ దళిత నాయకుడు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు, దుర్భాషలాడిన తీరును దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర శాసనసభకు నాయకత్వం వహిస్తున్న అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను నడి రోడ్డుపై అవమా నించే విధంగా మాట్లాడటం అత్యంత దారుణమని మండిపడ్డారు. వ్యక్తిగత విభేదాలు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉండవచ్చని, అయితే రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కారణంగానే నేడు దళితులు సమాజంలో ఉన్నత పదవులను అధిరోహిస్తున్నారని అన్నారు. అలాంటి రాజ్యాంగ వ్యవస్థ ద్వారా అత్యున్నతమైన శాసనసభ స్పీకర్ పదవిని అధిష్టించిన ఒక దళిత నాయకుడిని అవమానించడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. “ఒక దళిత నాయకుడు ఉన్నత స్థానంలో ఉండటం కొందరికి జీర్ణం కావడం లేదా? అందుకే ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడుతు న్నారా?” అని దళిత సంఘాల నాయకులు ప్రశ్నించారు. గౌరవ శాసనసభ స్పీకర్ పదవిని అవమానించడం అంటే కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను, ఆ పదవి గౌరవాన్ని కించపరచడమేనని పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, దళిత నాయకుల పట్ల అవమానకరంగా మాట్లాడే ధోరణిని ఇకపై సహించబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రాజ్యాంగ పరిరక్షణ, దళితుల ఆత్మగౌరవం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని దళిత సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంతయ్య, అదెలా మొగులయ్య, బంగారు కృష్ణ, రామని అనిల్, అల్ ఇండియా అంబేద్కర్ సంగం జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్, ప్రవీణ్ కుమార్, కేంపుల రాజు, కుమార్, అశోక్, నాగరాజు, వేణు, మల్లేశం, ప్రకాష్ రాథోడ్, సురేష్, , ప్రభాకర్ పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రికెట్‌కు కోదాడ క్రీడాకారులు

### అండర్–16 జిల్లా జట్టుకు అర్హాన్, చాణిక్య ఎంపిక


**కోదాడ, (సింగిడి):** హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న రాష్ట్రస్థాయి అండర్–16 ఇంటర్‌స్కూల్ నాకౌట్ టోర్నీకి ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టులో కోదాడ క్రికెట్ అకాడ మీకి చెందిన షేక్ అర్హాన్, గొర్రె చాణిక్య ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీల్లో ఎడమచేతి ఫాస్ట్‌బౌలర్ అర్హాన్ చక్కటి బౌలింగ్‌తో అత్యధిక వికెట్లు సాధించాడు. చాణిక్య లీగ్ పోటీల్లో సెంచరీ చేసి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. వీరి ప్రతిభ ఆధారంగా ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కోదాడ క్రికెట్ అకాడమీలో సాధన చేస్తూ జిల్లా స్థాయిలో సత్తా చాటిన ఇద్దరు క్రీడాకారులు ఇప్పుడు రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధమవుతున్నా రు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభా వంతులకు సరైన శిక్షణ, అవకాశాలు కల్పిస్తే ఉన్నత స్థాయికి ఎదగగలరని కోచ్ షేక్ సిద్దిఖ్ అన్నారు. క్రీడాకారుల ఎంపికపై కోదాడ క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సలీం షరీఫ్, అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి సురేష్, డాక్టర్ నందకిషోర్, ట్రెజరర్ ఖాజామియా, సతీష్, బడుగుల సైదులు, హమీద్, సురేష్, శంకర్, బుల్లయ్య, శ్రీకాంత్, శ్రీను, బాల్‌రాజు తదితరు లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అర్హాన్, చాణిక్య రా ణించి కోదాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# జానపద సినీ కథా నాయకుడు కాంతారావు

తెలుగు సినీ రంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజు ల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జాన పద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు. తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండి తెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతా రావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నార దుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన ‘లవకుశ’ సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరిం చింది. ఆయన స్వీయ చరిత్ర “అనగనగా ఒక రాకుమారుడు”.







తెలంగాణ లోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగు వేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు. ఏడాది వయసులోనే తండ్రిని కోల్పో యారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘి క, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన ‘నిర్దోషి’ (1951), ‘ప్రతిజ్ఞ’ (1953) మొదలుకుని 450కి పైగా సినిమా ల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయకుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా ‘సప్త స్వరాలు’, ‘గండర గండడు’, ‘ప్రేమ జీవులు’, ‘గుండెలు తీసిన మొన గాడు’ సినిమాలు తీశారు.

రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భాలలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో “తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వర రావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు.

ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరిం చింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. ‘నారదుడి’ పాత్రకు కాంతారావును తప్పించి మరెవరినీ ఊహించు కోలేనంతగా మెప్పిం చాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్ర ల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు.

కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్తస్వరాలు (1969); గండర గండడు (1969); ప్రేమ జీవులు (1971); గుండెలు తీసిన మొనగాడు (1974); స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్ లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. ‘సప్త స్వరాలు’ ‘గండర గండడు’ వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. ‘ప్రేమ జీవులు’ సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీ రంగంలోనే వెతుక్కో వాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు.

ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టు కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరా బాద్ చేరారు.

చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళు చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతంగా చాలా ఇబ్బందులు పడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవున్నారు.

అడపాదడపా సినీ పెద్దలు ఎవరయినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు. ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్కసంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు.
సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతా రావు, తన 85వ ఏట, 2009 మార్చి 22న క్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్‌లో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# హస్తకళలను గ్లోబల్ మార్కెట్లకు అనుసంధానించేలా చర్యలు: పవన్ కల్యాణ్

**అమరావతి,(సింగిడి):** హస్తకళాకారుల అభివృద్ధికి కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. క్లస్టర్ వారీగా కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు వేగంగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం సీతంపేటలో సవర కళాకారుల సెంటర్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. వీబీ జీ రామ్ జీ నిధులతో సవర కళాకారుల సెంటర్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మదన పల్లి, అనంతపురం, పెడనల్లో సెంటర్ల కోసం స్థలాల గుర్తింపు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. త్వరలో అక్కడ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఉదయగిరి కమ్యూనిటీ సెంటర్ అభివృద్ధికి రూ. 12 లక్షలు కేటాయించినట్లు పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఉదయగిరి కమ్యూనిటీ సెంటర్కు



మరమ్మతులు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఏటికొప్పాక ఆర్టిజన్ కేంద్రం పనులు పునఃప్రారంభిస్తామని చెప్పారు. హస్తకళాకారుల సంక్షేమానికి మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్పై ప్రత్యేక దృష్టిసారించామని అన్నారు. హస్తకళా ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశామని తెలిపారు. క్యూఆర్ కోడ్తో కళాకారుడి వివరాలు, శ్రమకు సంబంధించిన సమాచారం అందిస్తామని అన్నారు. హస్తకళలను గ్లోబల్ మార్కెట్లకు అనుసంధానించేలా చర్యలు చేపడుతున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా హస్తకళాకారులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాల్లో 1,708 మందికి పరీక్షలు చేసినట్లు వెల్లడించారు. సుమారు 93 మందికి ఉచితంగా శుక్లాల ఆపరేషన్లు చేసినట్లు చెప్పారు. 1,253 మందికి పైగా ఉచిత కళ్లద్దాల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. హస్తకళాకారులు పస్తులు ఉండకూడదని.. పనికి ఆటంకం కలగకూడదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సోషల్ మీడియాను యాక్టివ్ గా వాడాలి టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం

**అమరావతి,(సింగిడి):** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్షిప్ కాంక్లేవ్లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓపినియన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. "సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఎంపీటీసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా వివరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజెప్పాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు. ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆ నాయకుడు 'జగన్ మాదిగిస' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.



# భక్తుడు మర్చిపోయిన వస్తువులు అప్పగింత

### నిజాయతీ చాటుకున్న టీటీడీ సిబ్బంది

**అమరావతి,(సింగిడి):** తిరుమల కొండపై విధులు నిర్వర్తించే టీటీడీ సిబ్బంది మరోసారి తమ నిజాయతీని, అప్రమత్తతను చాటుకున్నారు. ఓ భక్తుడు పొరపాటున మర్చిపోయిన సుమారు రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగును విజిలెన్స్ సిబ్బంది సురక్షితంగా అతనికి అప్పగించారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం తిరుమల మార్గంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తమిళనాడుకు చెందిన పి. కార్తికేయన్ అనే భక్తుడు తన కుటుంబంతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరారు. సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో అలిపిరి తనిఖీ కేంద్రం (చెప్పా యింట్) వద్ద తనిఖీల అనంతరం, ఆయన తన బ్యాగును అక్కడే మర్చిపోయి తిరుమలకు వెళ్లిపోయారు. విధి నిర్వహణలో ఉన్న విజిలెన్స్ సిబ్బంది అక్కడ పడి ఉన్న బ్యాగును గుర్తించారు. దాన్ని పరిశీలించగా, అందులో విలువైన బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదు ఉన్నట్లు గమనించారు. వెంటనే బ్యాగులో లభించిన వివరాల ఆధారంగా భక్తుడు కార్తికేయన్ను ఫోన్లో సంప్రదించారు. బ్యాగు తమ వద్ద సురక్షితంగా ఉందని, తిరిగి వచ్చి తీసుకువెళ్లాలని సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కార్తికేయన్ వెంటనే తనిఖీ కేంద్రానికి చేరుకున్నారు. అధికారులు బ్యాగులోని వస్తువుల గురించి అడగగా, ఆయన అన్నింటినీ సరిగ్గా వివరించారు. ఆయన చెప్పిన వివరాలు సరిపోలడంతో, సిబ్బంది బ్యాగును అతనికి అందజేశారు. బ్యాగులో రూ. 10,900 నగదు, రెండు గాజులు, ఒక బంగారు గొలుసు, రెండు బంగారు ఉంగరాలు ఉన్నాయని టీటీడీ సెక్టార్-5 ఏవీఎస్వో రమేశ్ తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 5 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. తన విలువైన వస్తువులు తిరిగి దొరకడంతో భక్తుడు కార్తికేయన్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇంతటి అప్రమత్తత, నిజాయతీతో వ్యవహరించి తన బ్యాగును భద్రంగా అప్పగించిన టీటీడీ విజిలెన్స్ అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీకి రాజీనామా చేసిన బొత్స మేనల్లుడు

**అమరావతి, (సింగిడి):** వైసీపీలో కీలక పరిణామం చోటుచేసు కుంది. పార్టీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత జగన్ కు పంపించారు. ఈ పరిణామం ఉత్తరాంధ్ర వైసీపీ శ్రేణులకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. మజ్జి శ్రీనివాసరావు తన రాజీనామా లేఖలో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు, తాను నిర్వహిస్తున్న విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి, భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇన్ఛార్జ్ బాధ్యతల నుంచి కూడా వైదొలగుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బొత్స కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా, జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించే చిన్న శ్రీను అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బొత్స సత్యనారాయణ కుటుంబానికి ఉత్తరాంధ్రలో గట్టి పట్టుంది. అలాంటి కీలక నేత మేనల్లుడే పార్టీని వీడటం వైసీపీకి తీవ్ర నష్టంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లాలో కీలకమైన జడ్పీ ఛైర్మన్ పదవిలో ఉంటూ, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న నేత రాజీనామా చేయడం వెనుక కారణాలపై పార్టీ వర్గాల్లో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే, తన రాజీనామాకు గల కారణాలను చిన్న శ్రీను ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఆయన భవిష్యత్ కార్యాచరణ ఏమిటనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కిలో ఉల్లిగడ్డలు 32 రూపాయలే

### సామాన్యులకు ఊరట కల్పించేలా చర్యలు
### వచ్చే వారం నుంచి రైతు బజార్లలో లభ్యం
### ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**అమరావతి, (సింగిడి):** ఆంధ్రప్రదేశ్లో నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామా న్య ప్రజలకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుం ది. వంటింటి భారాన్ని తగ్గించే లక్ష్యంతో, కిలో ఉల్లిపాయలను కేవలం రూ. 32కే రాయితీపై అందించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం సోషల్ మీడియా ద్వారా వివరాలు వెల్లడించారు. వచ్చే వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లు, ప్రత్యేక మొబైల్ కౌంటర్ల ద్వారా ఈ రాయితీ ఉల్లిపాయల విక్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఉల్లితో పాటు, చౌకధరల దుకాణాల (రేషన్ డిపోలు) ద్వారా రాయితీపై కంది పప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్ ధరలతో పోలిస్తే దాదాపు 30 శాతం తక్కువ ధరకే నాణ్యమైన సరుకులను ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభు త్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

### జగన్ నాతో నీతులు చెప్పించుకునే
# స్థాయికి దిగజారారు: దస్తగిరి

**అమరావతి,(సింగిడి):** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్గా మారిన దస్తగిరి అమరావతికి వచ్చారు. తనను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు దస్తగిరి దంపతులు అమరావతికి వచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తనను చంపేస్తానని బెదిరించిన అధికారులే ఇప్పటికీ ఇబ్బంది పెడుతున్నా రంటూ దస్తగిరి వ్యాఖ్యానించారు. జగన్ తనతో కూడా నీతులు చెప్పించుకునే స్థాయికి దిగ జారారంటూ దుయ్యబట్టారు. రాష్ట్రం గురించి మాట్లాడే ముందు సొంత బాబాయ్ కూతురికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివేకా కేసులో వాస్తవాలు, మనీలాండరింగ్పై సీఎంకు వివరాలు అందిస్తానని దస్తగిరి తెలిపారు. సిద్ధార్థ్ లూథ్రా వద్ద తాను వకాలత్ తీసుకున్నట్లు నిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధమని.. నిరూపించలేకపోతే జగన్ రాజకీయాలు వదులుకుంటారా అంటూ సవాల్ విసిరారు. వివేకా కేసులో జగన్, భారతి దర్యాప్తు సంస్థలకు సహకరించాలని దస్తగిరి కోరారు.

**పులివెందులలో మాకు ప్రాణభయం ఉంది: షేక్ షభానా**

బాబాయ్కి, సునీతమ్మకు, దస్తగిరికి న్యాయం చేయాలని చంద్రబాబును కోరుతున్నామని దస్తగిరి భార్య షేక్ షభానా అన్నారు. సీఎంను కలిసి తమ గోడు చెప్పుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. పులివెందులకు వెళ్లాలంటే భయంగా ఉందని.. అక్కడ ప్రాణభయం ఉందన్నారు. ఉన్న కేసుల గురించి కాకుండా.. వివేకా కేసులో న్యాయం చేయాలని షేక్ షభానా విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు అపాయింట్మెంట్ కోరిన దస్తగిరి



**అమరావతి, (సింగిడి):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్గా మారిన షేక్ దస్తగిరి, ముఖ్య మంత్రి చంద్రబాబును కలిసేందుకు మంగళవారం అమరావతికి చేరుకున్నాడు. గత ప్రభుత్వంలో తనను వేధించిన అధి కారులే ఇప్పటికీ ఇబ్బందులకు గురిచే స్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎంకు ఒక వినతిపత్రం సమర్పిం చేందుకు అమరావతి వచ్చినట్టు వెల్లడించా డు. తన భార్య షేక్ షబానాతో కలిసి వచ్చిన దస్తగిరి, సీఎం అపాయింట్మెంట్ కోసం ఎదురుచూ స్తున్నట్లు మీడియాకు తెలిపాడు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శ లు గుప్పించాడు. ఇప్పుడు జగన్ కు తాను నైతిక విలువలు చెప్పాల్సి వస్తోందని, జగన్ ఆ స్థాయికి దిగజారారని ఎద్దేవా చేశాడు. రాష్ట్రం గురించి మాట్లాడే ముందు, బాబాయి కూతురికి న్యాయం చేయాలని హితవు పలికాడు. తాను న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా నుంచి వకాల్తా తీసుకున్నట్లు నిరూపిస్తే జైలుకు వెళ్లడానికి సిద్ధమని, ఒకవేళ నిరూపించలేకపోతే జగన్ రాజకీయాల నుంచి తప్పుకుంటారా? అని సవాల్ విసి రాడు. వివేకా హత్య కేసులో జగన్, ఆయన భార్య భారతి విచారణ సంస్థలకు పూర్తిగా సహకరించాలని దస్తగిరి డిమాండ్ చేశాడు. అంతేకాకుండా, వివేకా హత్య కేసు, సంబంధిత మనీలాండరింగ్ వ్యవహారాలపై తన వద్ద ఉన్న కీలక వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తానని దస్తగిరి స్పష్టం చేశాడు. "గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నన్ను చంపేస్తామని బెదిరించిన అధికారులే ఇప్పటికీ నా వెంటపడుతున్నారు. వారి వేధింపులు భరించలేకపోతున్నాం. అందుకే మా గోడును సీఎంతో చెప్పుకోవడానికి వచ్చాం" అని దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. దస్తగిరి భార్య షబానా మాట్లాడు తూ, తాము పులివెందులకు వెళ్లాలంటేనే భయంగా ఉందని కన్నీటిపర్యంతమైంది. తమ కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, న్యాయం పొందాలనే ఆశతో అమరావతికి వచ్చామని ఆమె తెలిపింది. సీఎంను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

# డీఎస్సీలో అక్రమాలు జరిగాయి

### లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి
### వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్



**అమరావతి,(సింగిడి):** ఆంధ్ర ప్ర దేశ్ డీఎస్సీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని అధికారులు చెప్పారని... దీని అర్థం డీఎస్సీలో అక్రమాలు జరిగాయని చెప్పడమే అని అన్నారు. విజిలెన్స్ పేరుతో కాలయాపన చేయకుండా ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీసేందుకు సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటా కింద కేటాయించిన 382 ఉద్యోగాలను ఎవరికి ఇచ్చారో పూర్తి వివరాలను పబ్లిక్ డొమైన్లో ఉంచాలని, నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని మార్గాని భరత్ నిలదీశారు. జూడో అసోసియేషన్ ఛైర్మన్గా ఉన్న లోకేశ్ తోడల్లుడు శ్రీభరత్ పైనా ఆరో పణలు చేస్తూ... పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ అక్రమాలు జరిగాయని విమర్శించారు. అసెం బ్లీని, ప్రజలను పచ్చి అబద్ధాలతో తప్పుదోవ పట్టించిన లోకేశ్ కి జగన్ను విమర్శించే స్థాయి లేదన్నారు. "లోకేశ్ ఎమ్మెల్యే కాకముందే నేను ఎంపీగా గెలిచాను. డీఎస్సీ అక్రమాలపై లోకేశ్ తో ఎక్కడైనా చర్చకు నేను సిద్ధం. కరకట్ట నివాసమైనా, హైదరాబాద్ ఇల్లయినా తేదీ, సమయం ఆయనే ప్రకటించాలి" అని బహిరంగ సవాల్ విసిరారు.

# డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం చేస్తున్నది

### పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**అమరావతి, (సింగిడి):** టీడీ పీ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వ హిం చిన డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తు న్నది 100 శాతం దుష్ప్రచారమేనని పెనమ లూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తీవ్రంగా విమ ర్శించారు. కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందు కే వైసీపీ ఈ తరహా డైవర్షన్ పాలిటిక్స్కు తెరలేపిందని ఆయన ఆరోపించారు. మం గళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో మంగళవారం ఆయన మీడియా సమావే శంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేయడంతో రాయలసీమ, ఉత్త రాంధ్ర ప్రాంతాల్లో తమ ఓటు బ్యాంకుకు నష్టం జరుగుతుందనే భయం వైసీపీని వెంటాడుతోందని బోడే ప్రసాద్ అన్నారు. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే కార్య క్రమాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ భుజాని కెత్తుకున్నారని విమర్శించారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై కూడా అక్రమాలు జరిగాయం టూ ఒక పత్రికను అడ్డుపెట్టుకుని విష ప్రచారం చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలోని ఇద్దరు అక్కాచెల్లెళ్ల ఉదంతాన్ని ఆయన ఉదహరించారు. సొంత ఇల్లు కూడా లేక అద్దె ఇంట్లో ఉంటున్న ఆ యువతులు కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారని, వారిలో ఒకరు 2019లో కేవలం ఒక్క మార్కు తేడాతో ఉద్యోగం కోల్పోయారని తెలిపారు. ఐదేళ్ల తర్వాత వారి కల నెరవేరితే, వారి మెరిట్ను కూడా ప్రశ్నిస్తూ వైసీపీ నేతలు అవమానించడం బాధాకరమన్నారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు గతంలో యువత జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో చేసిన తరహాలోనే ఇప్పుడు డీఎస్సీ అభ్యరులపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వేలాది మంది యువత సహనాన్ని పరీక్షించ వద్దని హెచ్చరించారు. యువత తిరగబడితే దాని ప్రభావం ఎలా ఉంటుందో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి తెలుస్తుందని అన్నారు. డీఎస్సీపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి వెళ్లి తిప్పికొడతామని బోడే ప్రసాద్ స్పష్టం చేశారు.


# ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం టీడీపీలో చేరా: శ్రీనివాసరావు





**అమరావతి, (సింగిడి):** తెలుగుదేశం పార్టీలో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేరారు. మజ్జి శ్రీనివాసరావుతో పాటు ఆయన కుమార్తె సిరి సహస్ర పసుపు కండువా కప్పుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వారు టీడీపీలో చేరారు. ఇప్పటికే వైసీపీకి, విజయనగరం జిల్లా అధ్యక్ష పదవితో పాటు.. భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త పదవికి చిన్న శ్రీను రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీలో తాను, తన కూతురు చేరినట్లు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమం తనను ఆకర్షించడంతో తెలుగుదేశం పార్టీలో చేరానని వెల్లడించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తాను భాగస్వామిని కావాలనే ఆశయంతో టీడీపీలో జాయిన్ అయ్యానని వివరించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో ఈ రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందని భావిస్తున్నానని చెప్పారు. విజయనగరం జిల్లాలో అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలనే టీడీపీలో చేరుతున్నానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు నాయుడు..?



**అమలాపురం, (సింగిడి):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం నాడు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు పర్యటించ నున్నారు. ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10:30 గంటలకు కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇరుసుమండకు చేరుకోనున్నారు. అనం తరం మాచవరం గ్రామం జయంతినగర్కి చేరుకుని.. 10.55 గంటల నుంచి 11.35 గంటల వరకు రైతులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించనున్నారు. అనం తరం 11:40 గంటలకు పండువారి పేట గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:55 గంటల వరకు అక్కడ జరిగే గ్రామసభలో పాల్గొంటారు. ఈ సందర్భం గా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో అర్హు లైన రైతులు, లబ్ధిదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలను చంద్రబాబు పంపిణీ చేయను న్నారు. ఆ తర్వాత బుడుంగపేటకు వెళ్లి మధ్యాహ్నం 3:15 గంటల నుంచి సాయం త్రం 4:45 గంటల వరకు టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ఇరుసుమండ నుంచి బయలుదేరి సాయంత్రం 5:40 గంటలకు ఉండవల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

# యూట్యూబర్ జోసెఫ్ రావణ్కు షాక్..

### రిమాండ్ పొడిగించిన గన్నవరం కోర్టు..

**కృష్ణా జిల్లా, (సింగిడి):** చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఖ్యూపా) కేసులో అరెస్టయిన యూట్యూబర్ బచ్చలకూరి రావణ్కు గన్నవరం కోర్టు మరోసారి షాక్ ఇచ్చింది. ఆయన రిమాండ్ను ఈ నెల 22 వరకు పొడిగించింది. ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న రావణ్ను విచారణ నిమిత్తం గన్నవరం కోర్టుకు పోలీసులు తరలించారు. విచారణ అనంతరం రిమాండ్ను పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కాగా, మావోయిస్టు భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలపై జులై 5న రావణ్పై కేసు నమోదైంది. ఆ మరుసటి రోజే కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల రిమాండ్ విధించింది. ఆ తర్వాత ఆయనను నెల్లూరు జైలుకు తరలించారు. అప్పటి నుంచి రావణ్కు కోర్టు పలుమార్లు రిమాండ్ విధిస్తూ వస్తోంది. దీంతో ఆయన జైలులోనే ఉంటున్నారు. తాజా గా మరోసారి విచారించిన న్యాయస్థా నం.. కేసు తీవ్రత దృష్ట్యా రిమాండ్ను పొడిగించింది.

**రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు..**

రావణ్ కేసుకు సంబంధించి పోలీసులు దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణ సందర్భంగా మావోయిస్టు నేత హిడ్మాను కీర్తిస్తూ రావణ్ చేసిన ప్రసంగాల వీడియోలను పోలీసు లు గుర్తించారు. రావణ్ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా సాయుధ తిరుగుబాటును ప్రేరేపించేలా మాట్లాడారని రిమాండ్ రిపోర్టులో వారు ఆరోపించారు. ప్రభుత్వ వ్యవస్థలను కూల్చివే యాలనేలా ప్రసంగించినట్లు తెలిపారు. వాక్ స్వాతంత్ర్యం ముసుగులో యువతలో తీవ్రవాద ఆలోచనలను చొప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

### భోగాపురం ఎయిర్పోర్ట్
# తరహాలో విజయవాడ విమానాశ్రయం: కేంద్ర మంత్రి

**అమరావతి,(సింగిడి):** తెలుగు సంస్కృతీ సంప్రదా యాలు ఉట్టిపడేలా విజయవాడ అంతర్జాతీయ విమా నాశ్ర య ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం జరుగు తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ రోజు(మంగళవారం) విజయవాడ ఎయిర్పో ర్ట్ను ఆయన సందర్శించారు. విమానాశ్రయంలో జరుగు తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణ పనులను పరిశీలిం చారు. అధికారులు నిర్మాణ పనుల ప్రగతిని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడ అంతర్జా తీయ విమానాశ్రయ పనులు త్వరగా పూర్తిచేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో కాంట్రాక్టర్ కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిందని, ఇప్పుడు కొత్త కాంట్రాక్టర్ను ఏర్పాటుచేసి పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. ఎన్నో సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి పనులను కొనసాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. భోగాపురం ఎయిర్పోర్ట్ తరహాలో కల్చరల్ ఎలిమెంట్స్కు ప్రాధాన్యమిస్తున్నామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తెలుగు ప్రజల సంస్కృతితో అనుసంధానమయ్యేలా, కృష్ణానది, దుర్గమ్మ ఆలయ ప్రత్యేకతలను ప్రతిబింబించేలా టెర్మినల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ గర్వపడేలా విజయవాడ ఎయిర్పోర్ట్ను తీర్చిదిద్దుతామన్నారు.

# మెగా డీఎస్సీపై వైఎస్ జగన్, వైసీపీది దిగజారుడు రాజకీయం

### బొండా ఉమామహేశ్వరరావు..



**అమరావతి,(సింగిడి):** ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామ హేశ్వరరావు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ స్వార్థ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు. డీఎస్సీ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. 16,400 మంది డీఎస్సీ యువత భవిష్యత్తుతో వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని బొండా ఉమా ఆరోపించారు. పచ్చ కామెర్లు ఉన్న వారికి ఊరంతా పచ్చగా కనిపించినట్లు జగన్ వైఖరి ఉందంటూ ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఏపీ హైకోర్టు సైతం వ్యాఖ్యానించిందని చెప్పుకొచ్చారు. నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను అవినీతికి తెరలేపుతూ ఇష్టారీతిన అమ్ముకున్నారని గత ప్రభుత్వంపై ఆయన ఆరోపణలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చిన జగన్.. ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్కసారైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. అలాగే, గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా? అని నిలదీశారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు కాపలాగా పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని బొండా ఉమా విమర్శించారు. ఇప్పుడు నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకెళ్తుంటే.. వైసీపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తోందని నిప్పులు చెరిగారు. ఏపీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి వారు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే ఉమా హెచ్చరించారు.

# శివాలయంలో భక్తి వెల్లువ

**సత్యనారాయణ వ్రతంతో ఆధ్యాత్మిక వైభవం**



**సుల్తానాబాద్, (సింగిడి):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పురాతన శివా లయంలో శ్రావణ మాసం చివరి ఆదివారం సంద ర్భం గా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించా రు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, అర్చకులు వ ల్లకొండ మఠం రమేష్ ఆధ్వర్య ంలో నిర్వహించిన ఈ వేడుకల్లో దంపతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్య నారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అర్చకులు రమేష్ దంపతులచే ప్ర త్యేక పూజలు, వ్రత కార్యక్రమాలను నిర్వహించా రు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదా లు స్వీకరించారు. కార్యక్రమం ముగింపులో నిర్వ హించిన అన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణ మాసం చివరి ఆదివారం సం దర్భంగా జరిగిన సామూహిక వ్రతం భక్తులను వి శేషంగా ఆక ట్టుకుంది.

# లక్ష్యమే లైఫ్.. చట్టమే సేఫ్టీ

**విద్యార్థులకు డీసీపీ భూక్య రామ్‌రెడ్డి దిశానిర్దేశం**






**సుల్తానాబాద్, (సింగిడి):** విద్యార్థులు చిన్న వయసు నుంచే జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని చేరుకునేలా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి సూచించారు. అలాగే ప్రతి విద్యార్థి చ ట్టాలు, న్యాయ వ్యవస్థపై కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తన స్వగ్రామమైన రాజన్న సి రిసిల్ల జిల్లా గర్జన పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల విద్యార్థులను విహారయాత్రలో భాగంగా పెద్ద పల్లి జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు తీసుకువ చ్చారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమం లో విద్యార్థులకు పోలీసుల విధులు, ఫిర్యాదుల స్వీకరణ, రిసెప్షన్ కౌంటర్, సీఐ, ఎస్సై కార్యాలయా లు, నిందితుల గదు లు తదితర అంశాలను పోలీ సులు వివరించారు. అనంతరం డీసీపీ విద్యార్థుల తో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన అవగాహన కల్పించేందుకు తమ సంస్థ ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు డీసీపీ కార్యాలయం, పెద్దపల్లి కలెక్టరేట్, ఎన్టీపీసీ తదితర ప్రాంతాలను సంద ర్శించారు. ఈ కార్యక్ర మంలో సీఐ పొన్నమనేని రంజి త్‌రావు, ఎస్సై చం ద్ర కుమార్, జూలపల్లి ఎస్సై మల్లేష్, అదనపు ఎ స్సై అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బం ది, విద్యార్థులు పాల్గొన్నారు.





# జూపల్లి సేవకు జేజేలు

**మూడు అవార్డులతో హ్యాట్రిక్**
**బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్‌గా జూపల్లి తిరుమలరావు**
**లయన్స్ క్లబ్ వేదికగా నరసయ్యపల్లె**



**సుల్తానాబాద్, (సింగిడి):** సేవే లక్ష్యంగా.. ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సుల్తానాబాద్ మం డలం నరసయ్య పల్లి సర్పంచ్, లయన్స్ క్లబ్ నాయకులు జూపల్లి తిరుమలరావు సేవా ప్రస్థానానికి అరుదైన గౌర వందక్కింది. రామ గుండంలో నిర్వహించిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి సేవా భినందన టెన్త్ డిస్ట్రిక్ట్ అవార్డ్స్ సెల బ్రేషన్లో ఆయనకు ఏకం గా మూ డు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించా యి. బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్, బెస్ట్ ఎంజేఎఫ్ డోనర్, బెస్ట్ గ్లోబల్ కేసెస్ అవార్డులతో జూపల్లి తిరు మలరా వు సత్కారం అందు కున్నారు. సేవా కార్యక్రమాల్లో ఆయన చూపిన చొరవ, నాయ కత్వం, సామాజిక బాధ్య తకు ఈ అవార్డులునిదర్శనంగా నిలి చాయి. అదే కార్యక్రమంలో సుల్తా నాబాద్‌కు చెందిన మి ట్టపల్లి ప్రవీణ్‌కుమార్‌కు బెస్ట్ జీఈటీ, జూలూరి అ శోక్‌కుమార్‌కు బెస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, సుధీర్‌రా వుకు బెస్ట్ సెక్రెటరీ, సతీష్‌కు బెస్ట్ ట్రెజరర్ అవార్డు లు దక్కాయి. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సిం హరాజు కోదండరాం మాట్లాడు తూ.. సుల్తానాబా ద్ లయన్స్ క్లబ్ నాయకులు విశేష సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తూ ప్రజలకు అండ గా నిలుస్తున్నా రని అభినందిం చారు. ఒకేసారి పలు పురస్కారా లు దక్కించుకోవడం సుల్తానా బాద్ లయన్స్ క్లబ్ సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.

# ఆచార్య దేవో భవ.. గురువుకు ఘన గౌరవం!

**మంచిర్యాల, (సింగిడి):** విద్యార్థి విజయానికి పునాది వేసే ఉపాధ్యాయుడి సేవలకు వెలకట్టలేం. పాఠ్యాంశాలతో పాటు విలువలు, క్రమశిక్షణ, నైతికతను నేర్పుతూ భావితరాలను తీర్చిదిద్దుతున్న గురువు లకు గౌరవం దక్కింది. ప్రైవేట్ పాఠశాలల ట్రస్మా ఆధ్వర్యంలో గద్దెరాగడి లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 'ఆచార్య దేవో భవ అవార్డ్స్' ప్రదానో త్సవం ఇందుకు వేదికైంది. కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరా ల ప్రేమ్‌సాగర్‌రావు హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజే శారు. శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థు లకు కేవలం పుస్తక జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికతను నేర్పే గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారి ప్రతిభను ప్రోత్సహించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రస్మా ప్రతి నిధులను అభినందించారు.

**గురువుల చేతుల మీదుగా ఎమ్మెల్యేకు సత్కారం**

అవార్డుల ప్రదానోత్సవం అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావును ఉపా ధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. గురువుల సేవలను గౌరవిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, జిల్లా అధ్య క్షుడు రాపోల్ విష్ణువర్ధన్‌రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారి చంద్రమోహన్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు దుర్గ ప్రసాద్, సీనియర్ కరస్పాండెంట్లు బాలాజీ, శరత్‌కుమార్, శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ గంగవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేతన్న సేవకు అరుదైన గౌరవం

**వలస నీలయ్యకు 'ఉత్తమ సేవారత్నం'**

**సుల్తానాబాద్, (సింగిడి):** వరంగల్‌లోని ఎస్‌వీఎస్ క్యాంపస్‌లో నిర్వ హించి న తెలంగాణ రాష్ట్ర నేతన్న టీవీ అవార్డు ఫంక్షన్‌లో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని పూసాల గ్రామానికి చెందిన వలస నీల య్యకు 'ఉత్తమ సే వా రత్న' అవార్డు లభిం చింది. అఖిల భారత పద్మ శాలి సంఘం అధ్య క్షులు అందగట్లస్వామి, తెలం గాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామ ర్తపు మురళి చేతుల మీదుగా నీలయ్య ఈ అవా ర్డును అందుకున్నారు. తన సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందజేయడం పట్ల వలస నీలయ్య హర్షం వ్యక్తం చేశారు. అవార్డు తో ఎం తో తృప్తిగా, గర్వంగా ఉందని పేర్కొం టూ నేతన్న టీవీ సీఓ రాజేందర్‌కు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపా రు. అలాగే అవార్డు ప్రదానోత్స వానికి సహకరించి న అందగట్ల స్వామి, కామ ర్తపు మురళితో పాటు అఖిల భారత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రతినిధులకు నీల య్య ధన్యవాదాలు తెలి పారు.



## సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా

# ప్రజాపాలన ముందుకు సాగుతోంది

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**వైరా (సింగిడి):** ప్రజా సంక్షేమం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన ముందుకు దూసుకుపోతుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ కొనియాడారు. ఆదివారం 1000 రోజుల ప్రజాపాలన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభు త్వానికి శుభాకాంక్షలు తెలిపిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, సంక్షేమం–అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు. 1000 రోజుల పాలనలో రైతుల సంక్షేమం, మహిళల ఆర్థిక సాధికారత, యువ తకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, పేదల కు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించే విధంగా ప్రజల కు అందుబాటులో ఉండే పాలనను అందిస్తు న్నామన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదా రులు, తాగునీరు, సాగునీరు, పట్టణాభివృద్ధి తదితర రంగాల్లో అనేకఅభివృద్ధికార్యక్ర మాలుకొనసాగుతున్నాయని, ప్రజల ఆశీ స్సులు, కార్యకర్తల సహకారంతో రాబోయే రోజుల్లో వైరా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా మన్నారు. 1000 రోజుల ప్రజాపాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సంద ర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వకశుభాకాం క్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తులత మున్సిపాలిటీ కేంద్రమైన వైరా పట్టణ వీధులలో వందలాది మంది కార్యకర్తలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఫోటో: వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన సంద ర్భంగా వైరా పట్టణ వీధులలో ప్రదర్శన నిర్వ హిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.

# అభివృద్ధికి వారధి.. ప్రాంతాలకు అనుసంధానం!



**మంచిర్యాల, (సింగిడి):** ఏళ్లుగా ఎదు రుచూస్తున్న రాకపోకల సమస్యకు పరిష్కారం చూపుతూ మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 32వ డివిజన్‌లోని అల్లూరి సీతారామ రాజు నగర్, రాంనగర్ ప్రాంతాలను అను సంధానించే కనెక్టివిటీ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనుల ను మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ స్థానికులతో కలిసి పరిశీ లించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తయిన పనులు, చేపట్టాల్సిన నిర్మాణ దశలు, పనుల వేగం తదితర అంశాలపై అధికారు లను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఏమాత్రం విస్మరించకుండా, నిర్దేశిత గడువులోగా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికా రులకు సూచించారు అల్లూరి సీతారామ రాజు నగర్, రాంనగర్ మధ్య రాకపోక లకు అనుసంధానంగా ఈ బ్రిడ్జి కీలకంగా మారనుంది. ప్రస్తుతం ప్రజలు ఎదు ర్కొంటున్న రాకపోకల ఇబ్బందులు తొలగ డంతోపాటు, రెండు ప్రాంతాల మధ్య ప్రయాణ సమయం తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, చిరువ్యాపారులు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలకు ఈ అనుసం ధానం ఉపయోగకరంగా మారనుంది. ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ.. 32వ డివిజన్ ప్రజల చిరకాల కోరికగా ఉన్న కనెక్టివిటీ బ్రిడ్జి నిర్మాణం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు ప్రత్యేక కృషితో సాకారమ వుతోందని తెలిపారు. బ్రిడ్జి అందుబాటు లోకి వచ్చిన అనంతరం అల్లూరి సీతా రామరాజు నగర్, రాంనగర్ ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభత రం అవుతాయని అన్నారు. నగర అభివృ ద్ధిలో రహదారులు, వంతెనలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల పాత్ర కీలకమని పేర్కొంటూ.. ప్రజల అవసరాలను గుర్తిం చి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మేయర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతోపాటు మంచిర్యాల నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమ ని స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి తే కేవలం రెండు ప్రాంతాలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, ఆ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడా ఊతం లభించే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పడుతున్న నివాస ప్రాంతాలకు రవాణా అనుసంధానం మెరుగుపడటం ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాల వినియో గం సులభతరం కానుంది. ఈ నేపథ్యంలో పనులను నాణ్యతతో పూర్తి చేయడమే కాకుండా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ ప్రమాణాలు పాటిం చాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్ర మంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వారోత్సవాల్లో సేవ స్ఫూర్తి

**జర్నలిస్టులకు ఘన సన్మానం.. ఉపాధ్యాయులకు సత్కారం**
**విద్యార్థులకు మోటివేషన్**





**సుల్తానాబాద్, (సింగిడి):** వాసవి క్లబ్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాప కుడు కల్వకుంట్ల చంద్రసేనగుప్త జయంతిని పురస్కరిం చుకొని ని ర్వహిస్తున్న వాసవివా రోత్సవాలు సేవా కార్యక్రమా లతో ఘనంగా జరిగాయి. వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఉ న్నత పాఠశాల (బాలికలు)లో 'మహి ళా సాధికారత' అంశంపైప్రత్యేక అవగాహన కార్య క్రమంనిర్వహించారు. ఇంటర్నేష నల్‌ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లంకిలింగమూర్తివిద్యార్థు లకు ప్రేరణా త్మక సందేశాన్ని అందిస్తూ,విద్య, ఆత్మవి శ్వాసం, స్వావ లంబనతోమహిళలుఅన్నిరంగా ల్లోరాణిం చాల్సిన అవసరాన్ని వివరించారు. ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయు లను శాలువాలతోఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశా రు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌ల ను పంపిణీ చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల దినో త్సవాన్ని పురస్కరి ంచుకొని ఆర్యవైశ్య భవన్‌లో మంద శ్రీనివాస్ గౌడ్, సాదుల సుగుణాకర్, టి.కే. శ్రీ నివాస్, సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, పల్లమహేష్, బోయిని వినోద్, పేగడ చందు, న్యాత రి శ్రీనివాస్, సుంక శ్రీధర్, విశ్వనాథ్ పాత్రికే యుల ను ఘనంగా సన్మానించారు. సమాజంలో జరుగు తున్న వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీ సుకువచ్చి ప్రజలకు దిశానిర్దేశం చేసేవారే జర్నలి స్టులని పేర్కొంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మాల్లో ఇంటర్నే షనల్ ప్రోగ్రాం కోఆర్డినే టర్ అల్లంకి లింగమూర్తి, క్యాబి నెట్ జాయింట్ సె క్రటరీ కాసం సత్య నారాయణ, ఎల్లంకి రాజన్న, జి ల్లా ఇన్‌చార్జి (మహిళా సాధికారత) బాదం వాణి, జిల్లా ఇన్‌చార్జి (సేవా కార్యక్రమాలు) యాంసాని రమాదేవి, జిల్లా చైర్‌పర్సన్ జైశెట్టి సుమ, జోన్ చై ర్‌పర్సన్ అల్లంకి హరిష్ కుమార్, వాసవి క్లబ్ అ ధ్యక్షులు రామిడి రవీందర్, కోశాధికారి పుల్లూరి ర మేష్, వాసవి వనిత అధ్యక్షురాలుఎల్లంకి విజయ, ప్రధాన కార్యదర్శి నార్లమా ధవి, కోశాధికారి కొము ర వెల్లి చంద్రకళతో పాటు పల్లా సురేష్, నార్ల శ్రీని వాస్, జైశెట్టి రాంప్రసాద్, సముద్రాల ప్రశాంత్, కొ మురవెల్లి రమేష్, పైడ ఆంజనేయులు, క్లబ్ సభ్యు లు పాల్గొన్నారు.

# హామీలు గాలిలో..

**బాకీ కార్డులతో బీఆర్ఎస్ పోరు**
**లాలపల్లిలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ హామీలపై నిరసన**





**సుల్తానాబాద్, (సింగిడి):** కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో 'బా కీ కార్డుల' పంపిణీ కార్యక్రమం చేపట్టా రు. బీఆర్ఎ స్ అధినేత కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మ నో హర్‌రెడ్డి పిలుపు మేరకు పార్టీ ముఖ్య నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బాకీ కార్డులను ప్రజల కు అంద జేశారు. ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ లను ప్రభుత్వం అమలు చేయలేద ని నాయకులు విమ ర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ట్లు తెలిపారు. హామీల అమ లులో ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రే ణులు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను ము మ్మరం చేస్తున్నాయని పేర్కొన్నారు బద్దం తిరుపతిరెడ్డి, బాసంపల్లి రాజేష్, రాజేశ్వర్ రెడ్డి, రాజేశం, లింగారెడ్డి, జగన్, రాయుడు, మ ల్లేశం, అంజి, వెంకటేష్, అనిల్, నా గరాజు తదితర నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ కోటమైసమ్మ ఆలయ నిర్మాణానికి జిల్లెల్ల రాములు భూమిపూజ



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తమ అభ్యర్థి కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ సర్పంచ్‌గా విజయం సాధిస్తే గ్రామంలో శ్రీ కోటమైసమ్మ తల్లి నూతన ఆలయాన్ని నిర్మిస్తామని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల రాములు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆది వారం శ్రీ కోటమైసమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లెల్ల రాములు మాట్లాడుతూ, గ్రామ ప్రజల విశ్వా సాన్ని గౌరవిస్తూ ఇచ్చిన హామీ మేరకు ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేసి, శ్రీ కోటమైసమ్మ తల్లి పండుగను గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంతో గ్రామంలో ఆధ్యా త్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని, అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలం దరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొమురం భీం కౌటాల నూతన కార్యవర్గం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** కొమురం భీం కౌటాల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొమురం మాంతయ్య, అధ్యక్షు లుగా ఏర్మ సుధాకర్, ఉపాధ్యక్షులుగా రాయి సీడం సుఖారాం, కె. ఉమాజీ, గౌడ హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా సీడం సురేష్, కార్యదర్శులుగా కే. ఆనంద్ రావు, పడాలి రాందాస్, కోశాధి కారిగా సీడం పోచయ్య, సలహాదారులుగా పి. పత్రు, పర్చాకే రామ్ చందర్, కోరేత్ హనుమంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పెరట్లో గంజాయి సాగు9 మొక్కలు స్వాధీనం

**కొమురం భీం ఆసిఫాబాద్ (సింగిడి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో పెరటి స్థలంలో అక్రమంగా సాగు చేస్తున్న 9 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నమ్మ దగిన సమాచారం మేరకు కౌటాల సీఐ బి. సంతోష్‌కుమార్ ఆధ్వ ర్యంలో చింతల మానేపల్లి ఎస్సై, పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. కుంబారి శంకర్ (68) తన పెర టి స్థలంలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తిం చారు. వాటిని స్వాధీనం చేసుకోగా, విలువ సుమారు రూ. 60 వేలుగా పోలీసులు అంచనా వేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

**సమాచారం ఇవ్వండి..** గంజాయి సాగు, విక్రయం, రవాణా, వినియోగం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే సమీప పోలీస్‌స్టేషన్ లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని పోలీసులు కోరా రు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచు తామని తెలిపారు.

## ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వాసవీ ఇంటర్నేషనల్ క్లబ్ – శ్రీ స్మితా డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**






**ఖమ్మం, (సింగిడి):** ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో వాసవీ ఇంటర్నేషనల్ క్లబ్, శ్రీ స్మితా డెంట ల్ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం ఖమ్మంలో ఘనంగా జరిగింది. శిబిరానికి హాజరైన ప్రజలకు ప్రముఖ దంత వైద్యులు డా. తరుణ్ మరియు వారి వైద్య బృం దం దంత పరీక్షలు నిర్వహించి, అవస రమైన వైద్య సలహాలు అందించారు. దంత సమ స్యలను నిర్లక్ష్య ం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందాలని వైద్యులు సూచించారు. శిబిరం లో దంతాల పరిశుభ్రత, నిత్య జీవితంలో పాటిం చాల్సిన దంత సంరక్షణ పద్ధతులు, దంత సమస్య లు రాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఉచితంగా వైద్య సేవలు అందించిన నిర్వా హకులకు స్థానికులు అభినం దనలు తెలిపారు.

**సేవే లక్ష్యంగా..**

సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వై ద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమ ని పలువురు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కు భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాల ను కొనసాగించాలని నిర్వాహకులు ఆకాంక్షి ంచారు.



# సమరభేరి' విజయంతో బీజేపీ నేతల్లో గుబులు

**మేయర్ వ్యాఖ్యలకు మాజీ మేయర్ ఘాటు కౌంటర్**
**కరీంనగర్ అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్**
**మాజీ మేయర్, సర్దార్ రవీందర్ సింగ్**




**కరీంనగర్, (సింగిడి):** : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విద్యార్థి, యువ సమరభేరి' సభ విజయవంతమైందని, దీంతో బీజేపీ నాయకుల్లో భయం మొదలైందని మాజీ మేయర్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మాజీ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. సభ అట్టర్ ఫ్లాప్ అయిందంటూ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న సభను విఫలమైందని చెప్పడం బీజేపీ నేతల అసహనానికి నిదర్శనమన్నారు. కేటీఆర్ యువత, విద్యార్థుల సమస్యలు, ఉద్యోగాలు, భవిష్యత్తుపై మాట్లాడి వారికి భరోసా కల్పించారని తెలిపారు. సభ విఫలమైతే మేయర్ ఇంతగా స్పందించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను విమర్శించే ముందు, ఆయన ఎంపీగా కరీంనగర్ నగరానికి, జిల్లాకు తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి 12బీ హోదా, ఎస్ఆర్ఆర్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా వంటి అంశాలను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రస్తుతం బీజేపీ నాయకులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ వాటినీ తమ ఘనతగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. కరీంనగర్ నగరంలో పారిశుధ్య పరిస్థితులు సరిగా లేవని, అవసరమైన సౌకర్యాలు, సామగ్రి లేక ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నగరపాలక సంస్థ సమావేశాల్లో బీజేపీ కార్పొరేటర్లే పారిశుధ్య సమస్యలను ప్రస్తావిస్తున్నారని, సమస్యలను ప్రశ్నించిన తమ పార్టీ కార్పొరేటర్లపై కేసులు పెట్టడం సరికాదన్నారు. నగర పాలన, అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని సర్దార్ రవీందర్ సింగ్ ప్రకటించారు. కరీంనగర్ అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని మేయర్‌కు సవాల్ విసిరారు. కేటీఆర్ సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసే ముందు, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరీంనగర్‌కు చేసిన అభివృద్ధిపై వివరాలు వెల్లడించాలని కోరారు. కరీంనగర్ ప్రజలను తక్కువ అంచనా వేయవద్దని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని, ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని సర్దార్ రవీందర్ సింగ్ స్పష్టం చేశారు.

ప్రభాతవల సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi బుధవారం 9-9-2026

## మహిళకే రక్షణ ఇవ్వలేని ప్రభుత్వం..
# ప్రజలకు ఏం రక్షణ ఇస్తుంది?

**డీజీపీపై కవిత తీవ్ర వ్యాఖ్యలు.. పోలీసుల తీరుపై నిలదీత : కవిత**

**ఉద్యమకారులను మోసం చేసిన రేవంత్ సర్కార్**

**హామీల అమలుకు అసెంబ్లీలో కాలపరిమితి ప్రకటించాలని డిమాండ్**



**హైదరాబాద్ బ్యూరో, (సింగిడి):** రాష్ట్రంలో మహిళల భద్రత, శాంతిభద్రతల పరిస్థితిపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను తీవ్రంగా ప్రశ్నించారు. బంజారాహిల్స్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ.. తనపై సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు చేసిన పోలీసును కేవలం సస్పెండ్ చేయడం కాకుండా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. "నాలాంటి మహిళకే రక్షణ కల్పించలేని పోలీసులు సామాన్య మహిళలకు ఎలా రక్షణ కల్పిస్తారు?" అంటూ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహిళలను కించపరిచేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారని ఆరోపించారు. పోలీసు శాఖలోనే ఒక ఉద్యోగి మహిళపై అసభ్యంగా వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత డీజీపీపై ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇప్పుడు విస్మరిస్తోందని కవిత ఆరోపించారు. "అధికారం కోసం ఉద్యమకారులను ఉపయోగించుకుని.. అధికారంలోకి వచ్చిన తర్వాత వారినే మరిచి పోయారు" అని విమర్శించారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, బీమా, పెన్షన్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి, నిర్ణీత కాలవ్యవధితో కూడిన కార్యాచరణను ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు. కేవలం హామీలు, ప్రకటనలతో కాలం గడపకుండా చట్టపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆమె ఆరోపించారు. కేంద్రంతో చర్చించి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, కులగణనలో ప్రత్యేక కుల వివరాల కాలమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, మహిళల భద్రత, ఉద్యమకారుల హక్కులు, బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తక్షణం నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కవిత హెచ్చరించారు.

## గిరిజన బాలికల కళాశాలలో 1000 రోజుల ప్రజా పాలన వేడుకలు

**సురక్షిత రక్షిత మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..**

**విద్యార్థినులతో కలిసి భోజనం.. అదనపు గదులు, సౌర విద్యుత్ ఏర్పాటుకు హామీ**





**దమ్మపేట, (సింగిడి):** మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన బాలికల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1000 రోజుల ప్రజా పాలన వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆర్థిక సహకారంతో కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షిత రక్షిత మంచినీటి కేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రజా పాలన వేడుకల పురస్కరిం చుకుని విద్యార్థినుల సమక్షంలో కేకును కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో నేరుగా ముచ్చటించి, వారి విద్యాభ్యాసానికి సంబంధించిన సమస్యలను, కళాశాల వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులకు అవసరమైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి, వారితో కలిసి కూర్చుని సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయి ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కళాశాల విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి వీరికి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, కొద్ది రోజుల్లోనే అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపడతామని స్పష్టం చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం కళాశాలలో సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయిస్తామన్నారు. అదేవిధంగా కళాశాల ఆవరణలో విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద నివారణకు తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థినులు సాధించిన విజయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక కార్యక్రమం ద్వారా వారి ప్రతిభను సత్కరించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వి. వెంకటరావు, కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపక బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పరిశోధనలో కోదాడ వాసికి గుర్తింపు

**డా. ప్రవీణ్ బర్మావత్‌కు చిలీ విశ్వవిద్యాలయ పురస్కారం**



**కోదాడ, (సింగిడి):** అంతర్జాతీయ పరిశోధన, బాహ్య నిధు లతో కూడిన ప్రాజెక్టులు, శాస్త్రీయ సహకార రంగాల్లో విశేష కృషికి కోదాడ బాలాజీ నగర్‌కు చెందిన డా. ప్రవీణ్ బర్మావత్‌కు చిలీలోని శాంటియాగో నగరానికి చెందిన సాంకేతిక మహానగర విశ్వవిద్యాలయం 'బాహ్య ప్రాజె క్టులకు గుర్తింపు-2026' పురస్కారం అందించింది. ప్రస్తుతం ఆయన ఆ విశ్వవిద్యాలయంలోని యాంత్రిక విభాగంలో సహాయ ఆచార్యుడిగా పనిచేస్తున్నారు.

**మూడు పరిశోధనా ప్రాజెక్టులకు కీలక బాధ్యతలు**

డా. బర్మావత్ మూడు అనంతర పరిశోధనా ప్రాజెక్టులకు మార్గదర్శక పరిశో ధకుడిగా వ్యవహ రిస్తున్నారు. అధునాతన పదార్థాలు, ఉష్ణ ఇంజినీరింగ్, శక్తి మార్పిడి, శక్తి నిల్వ వంటి అంశాలపై ఈ పరిశోధనలు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియాలోని కింగ్ ఫహద్ పెట్రోలియం, ఖనిజాల విశ్వవి ద్యాల యంతో కలిసి చేపట్టిన పరిశోధనలో ప్రధాన పరిశోధకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**రక్షణ పరిశోధనలోనూ భాగస్వామ్యం**

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నిధులతో ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ సాంకేతిక సంస్థ సహకారంతో జరుగుతున్న పరిశోధనలో డా. బర్మావత్ అంతర్జాతీయ నిపుణుడిగా, సహ ప్రధాన పరిశోధకుడిగా వ్యవహ రిస్తున్నారు. సముద్రంలో అత్యధిక వేగంతో ప్రయాణించే టార్పెడోల పనితీరు, కదలికలపై ఈ పరిశోధన కొనసాగుతోంది.

**175కు పైగా పరిశోధనా పత్రాలు**

డా. బర్మావత్ ఇప్పటివరకు 175కు పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. రెండు పేటెంట్లు ఆయన పేరిట ఉండగా.. మూడు శాస్త్రీయ పుస్తకాలకు సంపాదకుడిగా వ్యవహరించారు. పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణ రంగాల్లో ఆయన చేస్తున్న కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా యాంత్రిక విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ ఫెర్నాండో ఫ్యూయెంటెస్ గుటిరెజ్ ఆయనను అభినందించారు.

## మణికొండలో వైభవంగా 'భగీరథ సగర సంఘం'
# కమ్యూనిటీ హాల్ ప్రారంభం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, (సింగిడి):** నార్సింగి సర్కిల్ మణికొండ పరిధిలో నూతనంగా నిర్మించిన "శ్రీ శ్రీ శ్రీ భగీరథ సగర సంఘం" కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... సగర సమాజ బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడం వల్ల సంఘ సభ్యుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు, సమావేశాలకు అలాగే పేద ప్రజల శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా భగీరథ సగర సంఘం సంక్షేమానికి, అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భగీరథ సగర సంఘం అధ్యక్షుడు గుంటి వెంకటస్వామి సాగర్ గౌరవాధ్యక్షులు గుంటి మహాదేవ్, ఉపాధ్యక్షులు కందుకూరు అశోక్ సాగర్, నరసింహులు సాగర్, ప్రధాన కార్యదర్శులు గుంటి గోపాల సాగర్, వేముల కృష్ణ సాగర్,,ముఖ్య నాయకులు, ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సెయిలింగ్ పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థుల సత్తా

**స్వర్ణం, రజతం, కాంస్య పతకాలతో మెరిసిన ముగ్గురు విద్యార్థులు**



**హైదరాబాద్ బ్యూరో ,(సింగిడి):** జాతీ య స్థాయి యూత్ అండ్ జూనియర్ మల్టీక్లాస్ సెయి లింగ్ ఛాంపియన్‌షిప్--2026లో తెలంగాణ బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. మైసూరులో సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు జరిగిన పోటీల్లో ముగ్గురు విద్యార్థులు మూడు పతకాలు సాధించారు. 420 మిక్స్‌డ్ క్లాస్ విభాగంలో కామారెడ్డి జిల్లా బీసీ గురుకుల విద్యార్థిని సుంచనకోట రిష్విత స్వర్ణ పతకం, చంద్రాయణగుట్ట బీసీ గురుకుల విద్యార్థిని జల్లమ్మగారి శిరీష రజత పతకం సాధించారు. బాయ్స్ విభాగంలో షామీర్‌పేట్ బీసీ గురుకుల విద్యార్థి ధనుష్ జక్కుల కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఆప్టిమిస్ట్ మెయిన్ ఫ్లీట్ విభాగంలో మునుగోడు బీసీ గురుకుల విద్యార్థి హనుమంతు 24 మంది పోటీదారుల్లో 14వ స్థానం సాధించాడు. యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్‌లో నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సెయిలింగ్‌లో శిక్షణ అందిస్తున్నట్లు బీసీ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, కమిషనర్ బాల మాయాదేవి, సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

# దేశోద్ధారకుని అక్షర యజ్ఞం: తెలుగు పత్రికా చరిత్రలో స్వర్ణాధ్యాయం
## తెలుగు జాతి అక్షర దీపస్తంభం: ఆంధ్రపత్రిక ఆవిర్భావ వైభవం

జాతి మేల్కొలుపునకు అక్షరమే ఆయుధమై, బానిస సంకెళ్లను తెంచేందుకు కలమే కరవాలమైన ఉషఃకాలంలో తెలుగు నేలపై ఉదయించిన చైతన్య భానుడు 'ఆంధ్రపత్రిక'. తెలుగువారి ఆలోచనా సరళిని, సామాజిక జీవనాన్ని, రాజకీయ చైతన్యాన్ని పునర్నిర్మించిన ఈ పత్రిక చరిత్ర కేవలం ఒక సమాచార వాహిక ప్రస్థానం కాదు; అది ఆధునిక ఆంధ్ర జాతి ఆత్మగౌరవ పరిణామ వికాసం. పందొమ్మిదో శతాబ్దపు సంధ్యలో, ఇరవయ్యో శతాబ్దపు ప్రభాతంలో బ్రిటిష్ వలస పాలన కబంధ హస్తాల కింద



ఆంధ్రపత్రిక

భారతదేశ స్వాతంత్ర్యసిద్ధి

ఆసియాఖండానికే కాక, సకలప్రపంచానికీ మహోత్కృష్టసమయం

Founder: K. Nageswara Rao

భారతదేశం నలుగుతున్న కాలమది. 1905 నాటి వంగభంగ ఉద్యమం దేశవ్యాప్తంగా రగిల్చిన స్వదేశీ నిప్పు రవ్వలు తెలుగు నేలనూ తాకాయి. బిపిన్ చంద్రపాల్ వంటి జాతీయ నాయకుల రాజమండ్రి పర్యటనలు, 'వందేమాతరం' నినాదాలు తెలుగు యువతను ఉర్రూతలూగిస్తున్న వేళ, ఆ ఉద్యమ స్ఫూర్తిని నిరంతరం ప్రజల్లో సజీవంగా ఉంచేందుకు ఒక బలమైన తెలుగు దినపత్రిక లేదా వారపత్రిక లేకపోవడం పెద్ద లోటుగా నిలిచింది. అప్పటికే కొన్ని పత్రికలు ఉన్నప్పటికీ, యావత్ తెలుగు మాట్లాడే ప్రజలను ఒకే భావజాల తాటిపైకి తెచ్చి, రాజకీయ, సాంస్కృతిక దిశానిర్దేశం చేయగల మహత్తర శక్తిమంతమైన సాధనం ఆవశ్యకతను గుర్తించిన మహోన్నత దార్శనికుడు 'దేశోద్ధారక' కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు.

?కృష్ణా జిల్లా పెదకాళ్లపల్లి గ్రామంలో జన్మించి, మద్రాసులో విద్యాభ్యాసం ముగించి, బొంబాయి కేంద్రంగా 'అమృతాంజన్' బామ్ సంస్థను స్థాపించి వ్యాపారరంగంలో అఖండ విజయం సాధించిన నాగేశ్వరరావు పంతులు గారి హృదయం ఎప్పుడూ స్వదేశీ భావనలతో, ప్రజాసేవా తత్పరతతో కొట్టుకునేది. 1907లో గుజరాత్‌లోని సూరత్‌లో జరిగిన చారిత్రాత్మక భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు హాజరైన పంతులుగారికి జాతీయోద్యమ తీవ్రత, అందులో మాతృభాషా పత్రికల ఆవశ్యకత స్పష్టంగా బోధపడ్డాయి. జాతీయ భావాలు కేవలం ఆంగ్ల భాష తెలిసిన విద్యావంతులకే పరిమితం కాకూడదని, పల్లెల్లో ఉండే సామాన్యుడి గడపకూ చేరాలనే సంకల్పంతో, తన స్వార్జిత సంపదనంతా అక్షర యజ్ఞానికి ఆహుతి చేయడానికి సిద్ధపడ్డారు. అలా బొంబాయి మహానగరంలోని కలబాదేవి ప్రాంతంలో ఉన్న 'తత్వవివేచక ముద్రాక్షరశాల'లో 1908 సెప్టెంబరు 9వ తేదీన వినాయక చవితి పర్వదినాన 'ఆంధ్రపత్రిక' వారపత్రికగా భూమిపై తొలి శ్వాస తీసుకుంది. విఘ్నేశ్వరుని కృపతో తెలుగువారి అజ్ఞాన తిమిరాలను పారద్రోలే జ్ఞానదీపంగా అది ప్రస్థానాన్ని ఆరంభించింది.

?సుదూర తీరమైన బొంబాయిలో తెలుగు పత్రికను ముద్రించి, రైళ్ల ద్వారా తెలుగు ప్రాంతాలకు పంపించడం ఆ రోజుల్లో అత్యంత వ్యయప్రయాసలతో కూడిన పని. సీసం అక్షరాలను పేర్చే కంపోజింగ్ నుంచి ముద్రణ సాంకేతికత వరకు అన్నీ సవాళ్లే. అయినప్పటికీ నాగేశ్వరరావు పంతులు చెక్కుచెదరని దీక్షతో ఆ పత్రికను నడిపించారు. బ్రిటిష్ ప్రభుత్వం 1908 న్యూస్‌పేపర్స్ చట్టం, 1910 ఇండియన్ ప్రెస్ యాక్ట్ వంటి కఠినమైన ఆంక్షలను ప్రయోగించి దేశీయ పత్రికల గొంతు నొక్కాలని చూస్తున్నప్పటికీ, ఆంధ్రపత్రిక అణుమాత్రమైనా బెదరక స్వరాజ్య కాంక్షను, తిలక్ ప్రవచించిన తీవ్ర జాతీయవాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది. వారపత్రిక సాధించిన అపూర్వ ప్రజాదరణ, రోజువారీ వార్తల అవసరం పెరుగుతుండటం గమనించిన పంతులుగారు పత్రిక కార్యాలయాన్ని తెలుగు నేలకు మరింత చేరువ చేయాలని సంకల్పించారు. దీనితో 1914 ఏప్రిల్ 1న ఆంధ్రపత్రిక మద్రాసు నగరానికి తరలివచ్చి, తెలుగులో మొట్టమొదటి సంపూర్ణ రాజకీయ దినపత్రికగా అవతరించింది. శ్రీశైల మల్లికార్జున స్వామి భక్తులైన నాగేశ్వరరావు పంతులు గారు మద్రాసు మైలాపూరులో నిర్మించిన తమ భవనానికి 'శ్రీబాగ్' అని నామకరణం చేసి, అక్కడినుంచే పత్రికా కార్యకలాపాలను, అమృతాంజన్ విక్రయాలను కొనసాగించారు. ఆనాటి ప్రసిద్ధ మేధావి, పాత్రికేయుడైన గాడిచర్ల హరిసర్వోత్తమరావు సంపాదకత్వ బాధ్యతలు చేపట్టడంతో పత్రిక అగ్నికణాల వంటి సంపాదకీయాలతో దూసుకుపోయింది.

?ఆంధ్రపత్రిక కేవలం స్వాతంత్ర్య సమర వార్తలకే పరిమితం కాకుండా, ఆధునిక తెలుగు సాహిత్య వికాసానికి పెన్నిధిగా మారింది. 1910 నుండి నాగేశ్వరరావు పంతులు ప్రారంభించిన 'ఆంధ్రపత్రిక ఉగాది సంవత్సరాది సంచికలు' తెలుగు పత్రికా చరిత్రలో సువర్ణాక్షరాలతో



నేటినుండి నన్ను మీలో ఒకనిగా భావించండి

రాజు సందేశం

లిఖించదగిన అపురూప ప్రయోగాలు. 1911 నాటి ఉగాది సంచిక ఏకంగా 320 పుటలతో అత్యంత ఉన్నతమైన కాగితంపై, రంగుల చిత్రాలతో, సాహిత్య, చారిత్రక, శాస్త్రీయ వ్యాసాలతో వెలువడి యావత్ భారతదేశ పత్రికా రంగాన్ని విస్మయపరిచింది. ఆధునిక చిత్రకళా శిఖరాలు దామెర్ల రామారావు, అడివి బాపిరాజుల అమర చిత్రాలకు ఈ సంచికలు శాశ్వత నిలయాలయ్యాయి. గిడుగు రామమూర్తి పంతులు ప్రారంభించిన వ్యవహారిక భాషోద్యమానికి, గురజాడ అప్పారావు భావాలకు ఆంధ్రపత్రిక బాసటగా నిలిచి, సంస్కృత సమాసభూయిష్టమైన గ్రాంథిక భాషా దాస్య శృంఖలాల నుంచి తెలుగు గద్యాన్ని విముక్తం చేసి, ప్రజల నాలుకలపై నర్తించే సరళమైన, శక్తిమంతమైన పత్రికా భాషను ఆవిష్కరించింది. ఉన్నవ లక్ష్మీనారాయణ రచించిన 'మాలపల్లి' నవలా విశ్లేషణలైనా, రాయప్రోలు సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి వంటి భావకవుల గేయాలైనా ఆంధ్రపత్రిక పుటల్లోనే తెలుగువారి గుండెలను తాకాయి. పంతులుగారు 1924లో ప్రారంభించిన 'భారతి' సాహిత్య మాసపత్రిక తెలుగు విమర్శనా రంగానికి, పరిశోధనలకు అత్యున్నత ప్రమాణాలను నిర్దేశించింది.

?మహాత్మా గాంధీ సత?్య?రహ బాట పట్టినప్పుడు ఆంధ్రపత్రిక గాంధేయ సిద్ధాంతాలకు తెలుగునాట ప్రధాన ప్రచారకర్తగా మారింది. ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమ సమయాల్లో ఈ పత్రికను చదవడం అనేది తెలుగువారికి నిత్య పూజ వంటి పవిత్ర విధిగా పరిణమించింది. ఆ రోజుల్లో పల్లెల్లో రచ్చబండల వద్ద ఒకరు ఆంధ్రపత్రికను గట్టిగా చదువుతుంటే, వందలాది మంది ప్రజలు నిశ్శబ్దంగా ఆ వార్తలను వింటూ ఉద్వేగానికి లోనయ్యేవారు. పత్రిక పాఠకులను కేవలం గ్రహీతలుగా కాకుండా ఉద్యమకారులుగా మలిచింది. పత్రికా సంపాదకీయాలు బ్రిటిష్ అధికారుల గుండెల్లో గుబులు పుట్టించాయి. ప్రభుత్వం పలుమార్లు ఆంధ్రపత్రికపై భారీ జరిమానాలు విధించినా, నిషేధపు కత్తి ఝళిపించినా, నాగేశ్వరరావు పంతులు ధననష్టాన్ని సైతం లెక్కచేయక అక్షర సత్యాన్ని నిర్భయంగా చాటారు. కేవలం జాతీయ స్థాయి ఉద్యమాలే కాక, తెలుగువారి ప్రాంతీయ అస్తిత్వ ఆకాంక్ష అయిన 'ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర' నిర్మాణానికి ఆంధ్రపత్రిక వహించిన పాత్ర అనిర్వచనీయం. 1937 నవంబరు 16న చారిత్రక 'శ్రీబాగ్ ఒడంబడిక' నాగేశ్వరరావు పంతులు గారి స్వగృహమైన శ్రీబాగ్‌లోనే రూపుదిద్దుకోవడం, పత్రికాధిపతిగా ఆయనకు తెలుగు ప్రజలలో ఉన్న విశ్వసనీయతకు, గౌరవానికి తిరుగులేని నిదర్శనం.

?1938 ఏప్రిల్ 11న దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు పరమపదించిన తర్వాత ఆయన అల్లుడు, గొప్ప రాజనీతిజ్ఞుడైన శంభుప్రసాద్ పత్రికా బాధ్యతలను స్వీకరించి, ఆ విలువలను ఎంతో నిబద్ధతతో ముందుకు నడిపించారు. 1908లో విత్తనమై మొలకెత్తిన ఆంధ్రపత్రిక దాదాపు ఎనిమిది దశాబ్దాలకు పైగా, అంటే 1991లో తన ప్రచురణను విరమించేవరకు సుమారు 83 సంవత్సరాల పాటు అప్రతిహతంగా సాగింది. వార్తల్లో వాస్తవికత, సంపాదకీయాల్లో గాంభీర్యం, భాషలో స్వచ్ఛత, సమాజం పట్ల బాధ్యత కలగలిసిన ఆ పత్రిక ప్రస్థానం తెలుగు జర్నలిజానికి ఒక స్వర్ణయుగం. ఆధునిక కాలంలో సమాచార సాంకేతికత పెరిగి, వేల కొద్దీ వార్తా మాధ్యమాలు అరచేతిలోకి వచ్చినప్పటికీ, నిబద్ధత, నైతిక విలువలు, ప్రజాపక్షపాతం విషయంలో ఆంధ్రపత్రిక ఆనాడు నెలకొల్పిన ప్రమాణాలు నేటికీ దివ్య కాంతులీనుతూనే ఉన్నాయి. తెలుగు నేల ఉన్నంతవరకు, తెలుగు భాష బతికి ఉన్నంతవరకు, అక్షరాన్ని ప్రజల విముక్తి పోరాటానికి అంకితం చేసిన ఆంధ్రపత్రిక ఆవిర్భావం తెలుగు సాంస్కృతిక చరిత్రలో ధ్రువతారగా వెలుగొందుతూనే ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

singidinews@gmail.com



### ప్రీతి ముకుందన్-అశోక్ సెల్వన్

# ‘అన్బిల్ అవన్’ రిలీజ్ డేట్ ఫిక్స్

తమిళ చిత్రసీమలో అతి తక్కువ టైమ్‌లోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న యంగ్ హీరోయిన్ ప్రీతి ముకుందన్. రీసెంట్‌గా ‘బ్లాస్ట్’ మూవీతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీ, తాజాగా ‘అన్బిల్ అవన్’ అనే డిఫరెంట్ యాక్షన్ అండ్ రొమాంటిక్ డ్రామాతో ప్రేక్షకులను అలరిం చేందుకు సిద్ధమయ్యారు. టాలెంటెడ్ హీరో అశోక్ సెల్వన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా కనిపిస్తూ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వబోతోంది. దర్శకుడు ఆర్ కార్తికేయన్ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కి ప్రముఖ రచయిత విఘ్నేష్ రాజా కథ అందించడం విశేషం. మెలోడీ కింగ్ గోవింద్ వసంత మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాను హ్యాపీ హై పిక్చర్స్, ఐంగరన్ ఇంటర్నేషనల్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథ విషయానికి వస్తే, కొత్తగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఒక యంగ్ జంట జీవితం చుట్టూ ఈ స్టోరీ తిరుగుతుంది. ఊహించని విపత్కర పరిస్థితుల్లో వారి అనుబంధం, పరస్పరం ఉన్న నమ్మకం, ప్రేమ ఎలాంటి సవాళ్లను దాటుకుని నిలబడ్డాయనేదే ఈ చిత్ర ముఖ్య కథాంశం. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి చేసుకుని విడుదలకి రెడీ అయింది. ఈ క్రమంలోనే వినాయక నిమజ్జనం పండుగ కానుకగా సెప్టెంబర్ 25న ఈ సినిమాను వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి తీసుకువస్తున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. “ఏమాత్రం టెన్షన్, భయం లేని.. స్వచ్ఛమైన ప్రశాంతమైన ప్రగాఢ ప్రేమకథను ఆస్వాదించండి” అనే క్యాప్షన్‌తో రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రస్తుతం మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది.

### దీపావళి బరిలో నయనతార

## ‘మూకుత్తి అమ్మన్-2’..

### పండుగ సందడి మరింత పెరగనుందంటూ పోస్ట్



లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ చిత్రం ‘మూకుత్తి అమ్మన్-2’. గతంలో తమి ళంతో పాటు తెలుగు సినీ ప్రియులను ఎంతగానో అల రించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించిన ఈ మూవీ ‘మూకుత్తి అమ్మన్’ చిత్రానికి సీక్వెల్‌గా రాబో తుంది. సీనియర్ దర్శకుడు సుందర్ సి అత్యంత ప్రతిష్టాత్మ కంగా తెరకెక్కిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నయనతార మరొక సారి పవర్‌ఫుల్ దేవత పాత్రలో కనిపించి తన అద్భుత నటనతో ప్రేక్షకులను మెప్పిం చ బోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక సినిమాను అవ్ని సినిమాస్, వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్స్, రౌడీ పిక్చర్స్ బ్యానర్లపై నిర్మాత ఇషారి గణేష్ ఎంతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో టాలెంటెడ్ బ్యూటీ రెజీనా కాసాండ్రా, స్టార్ కమెడియన్ యోగిబాబు అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమై ఇప్పటికే చాలా రోజులు గడుస్తున్నప్పటికీ, మూవీ విడుదలపై ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక స్పష్టత రాకపోవడంతో తీవ్రమైన సందిగ్ధత నెలకొంది. దీంతో నయనతార అభిమానులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. మూవీ రిలీజ్ అప్‌డేట్ ఎప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తాజాగా, ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సంబంధించిన ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానుల్లో మళ్లీ కొత్త ఆశలు చిగురించాయి. ఈ భారీ ఫాంటసీ చిత్రాన్ని రాబోయే దీపావళి పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద పండుగ సందడిని మరింతగా పెంచేందుకు మేకర్స్ ఈ సినిమాను దీపావళి కి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు టాక్.

### బిగ్ బాస్ కోసం వచ్చి

## అడ్డంగా బుక్కైంది..

### నందన అరెస్ట్ వెనుక షాకింగ్ విషయాలు

యూట్యూబర్ నందన అరెస్ట్ వెనుక షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఉద్యోగాలు, వీసాల పేరుతో చాలా మంది యువతను నందన మోసం చేసినట్లు ఫిర్యాదులు అందడంతో ఆమెపై చాలా కాలం క్రితమే కేసులు నమోదయ్యాయి. పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. కాగా ఎట్టకేలకు ఆమెను హైదరాబాద్ లో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇంతకాలం తప్పించుకుని తిరుగుతున్న నందన బిగ్ బాస్ రియాలిటీ షో కోసం హైదరాబాద్ వచ్చి దొరికిపోయినట్టు తెలుస్తోంది. బిగ్ బాస్ లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ కోసం నందన సిద్ధం అవ్వగా.. లీగల్ అడ్డంకులు ఎదురైనట్టు తెలుస్తోంది. ఆ లీగల్ అడ్డంకులను తొలగించుకునేందుకు న్యాయవాదులతో సంప్రదించేందుకే నగరంలో అడుగు పెట్టినట్టు సమాచారం. అయితే ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే పోలీసులు ఆమెను విచారించగా తనకు ఏమీ తెలియదని.. ఈ వ్యవహారమంతా తన భర్త మధుకర్ చూసుకుంటారని నందన సమాధానం ఇచ్చినట్టు తెలుస్తోంది. పోలీసుల ప్రశ్నలకు నందన నుంచి దాటవేత సమాధానాలు మాత్రమే వచ్చినట్లు సమాచారం.



సినిమా సింగిడి
Cinma Singidi

బుధవారం
9-9-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737